ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No H 543 ఉదయం

TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 281 విజయవాడ, ఏప్రిల్ 14, 1969 సోమవారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా
	ఉ.పై.	ఉ.పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

నమ్మకస్థులైన మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 314 విజయవాడ-2.

కొత్త జెట్ విమానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— సోవియెట్ యూనియన్ ఇండియాకు ఒక కొత్తరకం జెట్ విమానాన్ని సప్లయి చేయడానికి సంసిద్ధత ప్రకటించింది. దాని పేరు యాక్—40 ఇది చిన్న పెద్ద ప్రయాణాలు రెండింటికి పనికి వస్తుంది.

యాక్—40 విమానంలో 38 మంది ప్రయాణం చేయవచ్చు రాత్రిపూట ప్రయాణానికి మాత్రమేకాక అన్ని ఋతువులకు కూడా అనువైనదని సోవియెట్ విమానయాన సంస్థ ప్రతినిధి ఒకరు నే డిక్కడ చెప్పారు. ఈ విమానం మామూలుగా 600 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేస్తుందని పైకి ఎగరడానికి గాని, క్రిందకు దిగడానికి కాంక్రీట్ రన్‌వే అక్కరలేదని ఆయన అన్నారు.

"ప్రధాని ప్రకటన తెలంగాణావారికి ప్రయోజనకరం"

న్యూఢిల్లీ నుంచి తిరిగి వచ్చినవెంటనే శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

జలియన్‌వాలాబాగ్ అమరవీరుల ఆశయాలు

ప్రజలు పునరంకితం కావాలని అమృతసర్ సభలో కేంద్రమంత్రి సిన్హా ఉద్బోధ

అమృతసర్, ఏప్రిల్ 13—

జలియన్‌వాలాబాగ్ మృతవీరుల ఆదర్శాలకు ప్రజలు పునరంకితం కావాలని కేంద్ర సమాచార మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు దేశ ప్రజలను ఉద్బోధించారు.

జలియన్‌వాలాబాగ్ 50 వ వార్షికోత్సవ సందర్భంలో మాట్లాడుతూ ప్రాంతీయ సంకుచితత్వాలవల్ల దేశ ఐక్యతకు భంగం వాటిల్లుతుందని, ఋతువివక్షకూడా తలెత్తుతున్నాయని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో తంతి తపాలాశాఖ వీరుడలచేసిన తపాలా బిళ్ళల ఆవిష్కరణ శ్రీ సిన్హా ప్రధానికి బహూకరించారు.

కులవరాలను రక్షించేందుకు స్వాతంత్ర్యం కోసం పోరాడిన జలియన్‌వాలాబాగ్ మృతవీరులవల్ల దేశం గర్వపూరితమై పుట్టాయని శ్రీ సిన్హా అన్నారు.

"మహోత్కృష్టమైన బలిదానం కలిసిన ఆ అమరుల ఆశయాలను ఆదరించడంలోనే మనం ప్రతిన పూనాలి" అని ఉద్ఘాటించారు.

ఈ ఉత్సవాలలో ప్రధాని శ్రీమతి ఇందిరా పాల్గొనడం ఎంతో సముచితం. ఆమె తాతగారు పండిట్ మోతీలాల్ నెహ్రూ, జలియన్‌వాలాబాగ్ దురంతాలను ఖండిస్తూ దేశ స్వాతంత్ర్యానికి కారణభూతమైన ధృఢత్వాన్ని జనంలో ప్రేరేపించారు.

మృతవీరులకు నివాళులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— శక్తివంతము, సమర్థవంతమయిన దేశాన్ని సృష్టించుకొనడంద్వారా మనం అసువులర్పించిన జలియన్‌వాలాబాగ్ మృతవీరులకు నివాళులు అర్పించవచ్చునని కేంద్ర ఉక్కుగనుల మంత్రి మహమ్మద్ ఏహీఖురేషి నే డిక్కడ అన్నారు.

భారతీయ యువక సమాజ్ వారు ఏర్పాటుచేసిన ఒక సభలో మాట్లాడుతూ పవిత్రమైన స్వాతంత్ర్యంకోసం వందలాది ప్రజలు ప్రాణాలు అర్పించారని. ఇటీవల దయలా దేశానికి ఎదురవుతున్న సమస్యల దారి నుంచి ఎలా అయిన దేశాన్ని రక్షించుకొని తీరాలని నేటి తరాన్ని ఉద్బోధిస్తున్నదని ఆయన అన్నారు.

"మునిగే పడవలో ఎక్కేతలంపులేదు"

బీహారు మంత్రివర్గంపై లోక్ తాంత్రిక కాంగ్రెసు నాయకుని వ్యాఖ్య

పాట్నా, ఏప్రిల్ 13— బీహారులో కాంగ్రెసు అయకత్వాన ఏర్పడిన మిశ్రమ ప్రభుత్వంలో లోక్‌తాంత్రిక్ కాంగ్రెసు చేరనున్నదని ఎ. ఐ. సి. సి. వర్గాలద్వారా ఢిల్లీనుంచి సమాచారం అందినట్టు కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలు నిరాధారమని నేడు లోక్‌తాంత్రిక్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్ గఫూర్ (ఎం. ఎల్. సి.) ఖండించారు.

పార్టీ జనరల్ సెక్రటరీగావున్న తనకెట్టి సమాచారం అందలేదని, ఈ వార్త పూర్తిగా అపోహ జనకమైనదని. ప్రతిపక్షం పక్షాలలో గందరగోళం సృష్టించేదిగా వున్నదని ఆయన అన్నారు.

మునిగే పడవలో ఎక్కే ఉద్దేశం తనకు లవలేశం కూడా లేదని ఆయన పేర్కొన్నారు.

అనంద్ మార్గ్ కార్యక్రమాలను ప్రభుత్వం జాగ్రత్తగా కనిపెట్టి ఉంటున్నదని కేంద్ర హోం శాఖ స్టేట్ మంత్రి విద్యా చరణ్‌శుక్లా ఏప్రిల్ 11 వ తేదీన లోకసభలో శ్రీ రామాశ్రయ్ శాస్త్రి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ప్రత్యేక రాష్ట్ర నినాదం జాతి సమైక్యతకు హానికరమని ముఖ్యమంత్రి హెచ్చరిక

ఎన్.జి.ఓలు సమ్మె జరపరాదనికూడా సూచన

మంత్రివర్గ పునర్నిర్మాణం జరగనున్నట్టుగా వెల్లడి

రాష్ట్ర విభజన ప్రసక్తికి తావులేదని స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 13—

ప్రధాని ప్రకటన తెలంగాణా ప్రాంతం ప్రయోజనాల పరిరక్షణకు దోహదకరమని అందుచేత తెలంగాణా ప్రజలు హర్షించాలని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ అన్నారు.

ఉప ముఖ్యమంత్రి నియామకం, మంత్రివర్గ విస్తరణ తదితర విషయాలవంటి "రాజకీయ సంబంధమైన ఏర్పాట్లు" తనకు వీలైనప్పుడు జరపగలవని నే డిక్కడ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ముఖ్యమంత్రి నేటి పత్రికా విలేకరుల సమావేశం న్యూఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు. ప్రత్యేక తెలంగాణా వివాదానికి ప్రజల లామకారదని ఆయన అన్నారు. ఈ వివాదం రాష్ట్ర సమగ్రతకేగాక జాతిసమగ్రతకు కూడా హానికరమని ఆయన హెచ్చరించారు

రాష్ట్ర 15వ తేదీన సమ్మె జరుగనున్నదని ఆయన తెలంగాణా ఎన్. జి. వో. అసోసియేషనుకు హెచ్చరించారు.

ప్రభుత్వోద్యోగులకు రాజకీయాలలో లోకం కలుగజేసుకొనరాదని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వోద్యోగులకు ఇబ్బందులున్న పక్షంలో తనతో వారు చర్చింతవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

అంతేగాని సమ్మెచేసి రాజకీయాలలో ప్రమేయం కలుగజేసుకోవరాదని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర విభజన సమస్యను గురించి ఎంత మాత్రం చర్చించడానికి వీలు లేదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

తాను కలుసుకొన్న తెలంగాణా పార్లమెంటు సభ్యులలో ఎక్కువ మంది తాము ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు వ్యతిరేకమని పృష్టంచేశారని ముఖ్యమంత్రి చెప్పారు.

వారిని నేటి ఉదయం లోకసభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి నివాస భవనంలో కలుసుకున్నానని ఆయన చెప్పారు.

తన మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా తెలంగాణా వ్యక్తినియమిస్తారా అని అడిగిన ప్రశ్నకు, "ఉపముఖ్యమంత్రి నియామకంగాని లేక మంత్రివర్గవిస్తరణగాని, వారు వీలైనప్పుడు చేయగలమ" అని ముఖ్యమంత్రి సమాధానంగా చెప్పారు.

నియమించబోయే ఆ ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గంలోని మీ సహచరులా లేక బయటివారా?

ఆ విషయంగురించి తగిన సమయంలో తాను ఆలోచించగలనని చెప్పి ముఖ్యమంత్రి ఆ ప్రశ్నను దాటవేశారు.

ప్రశ్న: కుదిరిన ఒప్పందం దృష్ట్యాను తగిన వాతావరణం సృష్టించేందుకు తెలంగాణా లందోళన సందర్భంగా అరెస్టు చేసిన వారినందరిని విడుదల చేసే విషయం పరిశీలిస్తారా?

ముఖ్యమంత్రి:—వారిని విడుదల చేసే సమస్య ఇప్పుడు తలెత్తదు.

ఆ అరెస్టులను గురించి పత్రికలు గోరంతలు కొండంతలు చేస్తున్నాయని ముఖ్యమంత్రి విర్యాడు చేశారు. వెయ్యి మందిని మాత్రమే అరెస్టు చేసినట్టు పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ తనకు చెప్పినట్టు ఆయన తెలియజేశారు.

ఒక విలేకరి: రెండువేల ఆడవందల మందిని అరెస్టు చేసినట్టు పత్రికా విలేకరులకు తెలియజేసింది కూడా పోలీసులే.

ముఖ్యమంత్రి: ఆ దంతా పోలీసయ్యలయ్యా. వారలు యిచ్చేటప్పుడు నిగ్రహంగా ఉండమని మాత్రమే మీకు (పత్రికా విలేకరులకు) విజ్ఞప్తిచేస్తున్నాను. దేశప్రయోజనాల దృష్ట్యా ఈ వార్తలను ఆందోళనకరంగా ప్రచురించడం మంచిది కాదు.

ప్రశ్న: ప్రత్యేక తెలంగాణాను కోరడం నేరమవుతుందా?

ముఖ్యమంత్రి: నేరమంటే మీ అభిప్రాయమేమిటి? తెలంగాణా ప్రజల శ్రేయస్సు దృష్ట్యా, దేశ శ్రేయస్సు దృష్ట్యా నేర్పాటును కోరడం విజంగా—అది నేరమని నను అనలోనమకోండి— విదూర కరం.

డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీధాసదంద్రారెడ్డి, శ్రీచౌక్కారావు, (ఢిల్లీలో ఢిల్లీలో జరిపిన చర్చలలో ప్రత్యేకతెలంగాణాను కోరలేదని ఆయన అన్నారు.

వారు ప్రధాని ప్రతిపాదనను విరాకరించారా అని ప్రశ్నించగా ముఖ్యమంత్రిఇలా జవాబు చెప్పారు:

దానితిరస్కరించే ప్రశ్న లేదు. ప్రధాని గాని, హోం మంత్రిగాని కాంగ్రెసు అధ్యక్షుడుగాని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగాని రాష్ట్రాన్ని సందర్శించాలని మాత్రమే వారు అడిగినట్టు నేను తెలుసుకొన గలిగాను. వారు కోరినది అది మాత్రమే.

ప్రశ్న: తెలంగాణా పరిస్థితిని కేంద్రానికి వివేదించడం ఇంతవరకు పరిగా జరగలేదన్న దృష్టితోనే వారు అట్టి మాదన చేశారు. విజమేనంటారా?

ముఖ్యమంత్రి ఈ ప్రశ్నకు జవాబివ్వలేదు.

పాక్ ప్రెసిడెంట్ ఎదుర్కొంటున్న చిక్కులు

దేశ మనుగడో లేదా సర్వనాశనమో తేల్చవలసినస్థితి ఏర్పడినట్టు పరిశీలకులవ్యాఖ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—

పాకిస్తాన్ ఒక జాతిగా వుండడమా లేక సర్వనాశనం కావడమా అన్నదే ప్రస్తుతం పాక్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ఎదుర్కొంటున్న కీలకమైన సమస్య అని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

20 సంవత్సరాలకు పూర్వమే పాకిస్తాన్ ఏర్పడినప్పటికి, దానికిరాజ్యాంగం అంటూ ఏర్పడలేదని ప్రముఖ పత్రికా వ్యాఖ్యాత జి. ఎ. నురెని పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌పై గురుతరమైన బాధ్యత వున్నదని, అదెవిధంగా ప్రజలు కూడా ఆయన కృషిలో సహకరించాలని అన్నారు.

20 సంవత్సరాలుగా జరిగిన వైపరీత్యాల తీవ్ర పరిణామాలను ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ఎదుర్కొనవలసి వున్నదని కూడా ఆయన అన్నారు.

సక్రమమైన రాజ్యాంగం లేకపోవడంతో అప్పుడప్పుడు మార్షల్ లా అమలుజరపవలసి వస్తున్నదని ఆయన అన్నారు. పాకిస్తాన్ ఏర్పడిన తొలి దశాబ్దంలో పాకిస్తాన్ రాజ్యాంగబద్ధ పరిపాలన యివ్వడంలో రాజకీయ నేతలు విఫలమయ్యారు.

ప్రాంతీయ స్వయంపరిపాలనా ప్రతిపత్తి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. సోవలిజం, ఇస్లామ్ సహజీవనం సాధ్యపడదని ఆయన హెచ్చరించారు.

మాజీ మంత్రి బాంజీ ఉరితీత

బాంగ్కి, ఏప్రిల్ 13— సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ జీన్—బెడెల్ బెకాసాను హత్యచేయడానికి ప్రయత్నించాడన్న నేరానికి మాజీ ప్రకారోగ్య శాఖా మంత్రి అలెగ్జాండ్రె బాంజిను ఉరితీసినట్టు నేడు బాంగ్కి రేడియో ప్రకటించింది.

ఈ ఉరితీతను విన్న అమలు పరచినట్టు ఆ ప్రకటన తెల్పుతున్నది.

పాకిస్తాన్‌లో మావో రచనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— చైనా మావో రచనలను ఉర్దూలోకి అనువదించి ఇటీవల కరాచీలో ప్రచురించినట్టు పీకింగ్ రేడియో వెల్లడించింది.

ఆ గ్రంథం కవరుపై మావో ఫోటో ప్రచురించారు.

"ప్రధాని ప్రకటన ఆశాభంగకరం"

అది సమస్యను పరిష్కరించబోదని ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తెలంగాణా నాయకుల ప్రకటన

రాజకీయ పరిష్కారాన్ని కనుగొనవలసి వున్నదని హెచ్చరిక

ప్రత్యేక తెలంగాణా ప్రశ్న ఢిల్లీలో అసలు చర్చకు రాలేదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 13—

ప్రధాని సూచించిన అష్టసూత్ర ప్రణాళిక సమస్యా పరిష్కారానికి తోడ్పడబోదని తాము భావిస్తున్నట్టుగా ఢిల్లీ చర్చల నుంచి తిరిగి వచ్చిన కొన్ని నిమిషాలకే డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ జె. చొక్కారావుగార్లు శ్రీ కొండాలక్ష్మణ్‌తో చేరి ఒక సంయుక్త ప్రకటన చేశారు.

తెలంగాణా విషయమై ప్రధాని చేసిన ప్రకటన తమకు ఆశాభంగం కలిగించినట్టు కూడా వారు స్పష్టంచేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి వివరణ

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి తదుపరి పత్రికలవారికి తన ప్రకటనను గురించి వివరిస్తూ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటనలో వున్న కార్యక్రమాలు, తెలంగాణా ప్రజలలో ఆశాంతిని, అలజడి సమస్యను నిర్దిష్టమైన పరిష్కారం కనుగొనడంగా నిరూపిస్తాయని చెప్పారు. తెలంగాణా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పాదభద్రతకు కూడా తగు పరిష్కారాన్ని కనుగొనలేదని ఆయన అన్నారు.

తెలంగాణా మిగులు నిధులు

తెలంగాణా మిగులు నిధులు విషయమై విస్తారించి, ఆర్థిక సంబంధమైన కీలక పరిస్థితి ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు అవసరమైన నిధులను ఏ విధంగా కనుగొనగలదో తమకు అమాహ్యంగా ఉన్నదని ఆయన అన్నారు కనీసం మిగులు నిధులను అట్టి చేసినప్పటికి, ఆంధ్రదేశంలో అందువల్ల ఏర్పడగల పరిణామాలు సమస్యలు, మరింత కిష్టంచేయగల అవకాశ మున్నదో లేదో అనే విషయాన్ని కూడా ఢిల్లీ సభలో పరిశీలించడం జరగలేదని కూడా శ్రీ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణా సమస్య

తెలంగాణా నాయకులు ఢిల్లీ సభలో ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును వ్యతిరేకించినట్టు ముఖ్యమంత్రి చేసిన ప్రకటన విషయమై ప్రస్తావించి, ముఖ్యమంత్రి చేసిన ప్రకటన "అసత్యమయి" అన్నారు. ఈ సమస్యపై ఢిల్లీ సభలో ఎటి ప్రస్తావన చేయడం జరగలేదని ఆయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలన్న కోర్కె సమర్థనీయమైన నప్పటికి, కాకపోయినప్పటికి. ఢిల్లి చర్చలలో ప్రస్తావనకు రాలేదని ఆయన చెప్పారు.

తెలంగాణా ఉద్యమం అప్రతిహతంగా గత నాలుగు నెలల నుంచి జరుగుతున్నప్పటికి "మొత్తం సమస్యను బాగా తేలికగా చిత్రించడానికి" ఢిల్లీ చర్చలలో ప్రయత్నం జరిగినట్టు శ్రీ చెన్నారెడ్డి తెలియజేశారు.

ఒక మంత్రివర్గ ఉప సంఘం గాని, కేంద్ర ప్రభుత్వం ప్రతినిధులుగాని లేదా ఆలిండియా కాంగ్రెసు కమిటీగాని తెలంగాణా పరిస్థితిని స్వయంగా వచ్చి పరిశీలించి, తెలుసుకొంటేనే తప్ప తెలంగాణా ప్రజల భావాలను, అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకొనడం సాధ్యం కాదని ఆయన చెప్పారు.

ఈ సమస్యకు ఎట్టి పరిష్కారమైనా తెలంగాణా ప్రజలను సంతృప్తి పరచాలని ఆయన అన్నారు.

అంతేకాకుండా తెలంగాణాలో ప్రస్తుత సమస్య శాంతి, భద్రతలకు సంబంధించినది కాదని, నిశ్చయంగా రాజకీయ పరిపాలనా సంబంధమైన సమస్య అని శ్రీ చెన్నారెడ్డి స్పష్టంచేశారు.

పత్రికలవారు అనేక ప్రశ్నలవర్షం కురిపించినప్పటికీ, ప్రత్యేక తెలంగాణా కోర్కెకు సంబంధించి తన అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి డాక్టర్ చెన్నారెడ్డి నిరాకరించారు. ప్రత్యేక తెలంగాణా కోర్కెకు సంబంధించి తనఅభిప్రాయాలను "సరియైన సందర్భంలో" వ్యక్తం చేయగలనని ఆయని అన్నారు.

ఈ సమస్యపై శాశ్వతపరమైన నిశ్చయమైన అభిప్రాయానికి రాలేదని, అయితే చిన్న చిన్న రాష్ట్రాల ఏర్పాటు కోర్కె బలమైనదన్న వాదన కూడా వున్నదని అన్నారు.

శ్రీ డి. సంజీవయ్య హైదరాబాద్ రాక

హైదరాబాద్, ఏప్రిల్ 13— కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ డి. మోదరం సంజీవయ్య న్యూఢిల్లీ నుంచి నేడిక్కడకు విమానంలో వచ్చారు.

పాట్నా, ఏప్రిల్ 13—భాగల్పూరులోని కళాశాల అధ్యాపకుల సమ్మె సందర్భంగా అయిదవ రోజున ఇక్కడ సూతన పదిహేలయం ఎదుట నిన్న ఉదయం సత్యాగ్రహం చేయదలచిన 17 మంది అధ్యాపకులను అరెస్టు చేశారు.

తరువాత 16 విడుదల!

అడుగడుగునా అందగత్తెలు
ఆ సుందరాంగులకు సొగసైన యవ్వనం,
ఆ యవ్వనానికి దీటైన రూపం,
ఆ రూపలావణ్యాలకు ముచ్చటైనవంపులు,
ఆ వంపుల తొలిగిలిగింపు తలపులవలపు.

ఏమని చెప్పం, ఎలా చెప్పం?
ప్రణయ మాధుర్య సరస్సులో ఓలలాడించే
ఆ ప్రణయ దేవతలను కళ్ళారా చూడండి!

పాగర్ ఫిలింస్ సమర్పించు
శృంగార ప్రధాన మనోహర అద్భుత గాథ

గోవా
సి.పి.డి. 999

నిర్మాత.. పి.పెద్దిరాజు సీతారామరాజు
నిర్వహణ నిర్మాత..

Vijaya

యావత్ భారతదేశం పొగడుచున్న పనామా



ఎంతో నాణ్యమైన సిగరెట్టు!
తృప్తికరమైన రుచి సువాసనగల
బంగారు రంగు వర్జినియా
పొగాకుతో నిండినది
యావద్భారత ప్రియమైనదే
మీ ప్రియమైనది కాదా?

గాడ్ఫ్రే ఫిలిప్స్ ఇండియా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

బెంగాల్ సంఘటనలు

కేంద్ర ప్రభుత్వంతో "అమీతుమీ" తేల్చుకొనడానికే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సిద్ధపడుతున్నదా?

ఇటీవల ఆ రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలను చూస్తే ఈ అభిప్రాయమే బలపడుతున్నది. దాదాపు ప్రతి విషయంలోను కేంద్రం బొసన్న దాన్ని కాదని, కాదన్న దాన్ని బొసని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అంటున్నది. అదే మంటే, కేంద్రం రాష్ట్రాల సంబంధాల ప్రసక్తి తెస్తున్నది.

రాష్ట్రపతి పరిపాలనలో ప్రశాంతంగా వున్న పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల తిరిగి శాంతి భద్రతల పరిస్థితి క్రమంగా క్షీణిస్తున్నది. రాష్ట్రంలోని పెక్కుచోట్ల కార్మికవర్గాల మధ్య సంఘర్షణలు జరుగుతున్నాయి. ఈ సంఘర్షణలలో ఆయా వర్గాలవారు స్వేచ్ఛగా బాంబులవంటి మారణాయుధాలను వుపయోగిస్తున్నారు. "ఘెరావ్"లను ప్రోత్సహించే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చినందువల్ల ఘెరావ్‌లు కూడా తిరిగి జోరుగా జరుగుతున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకికి చెందిన ఒక ఉన్నతోద్యోగిని "ఘెరావ్" చేయగా, గుండెజబ్బు వున్న ఆయన దానికి తట్టుకోలేక మరణించాడట.

పోతే, దుర్గాపూర్‌లోను, తెలినిపారాలోను, రవీంద్ర సరోవర్ స్టేడియంలోను ఇటీవల తీవ్రమైన స్థాయిలో కొట్లాటలు జరిగాయి. ఈ కొట్లాటలలో రాష్ట్రంలో అధికారంలో వున్న ప్రంట్‌లోని పార్టీలు పాల్గొనడం గమనార్హం. ఈ సంఘటన లన్నింటినిబట్టి పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు లేకుండా పోతున్నవని స్పష్టమౌతున్నదని, ప్రజల ప్రాణ, మాన,విత్తాలకు రక్షణలేకుండా పోయిందని భారతీయ క్రాంతిదళ్‌తో సహా వివిధ రాజకీయ పక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులు ప్రకటించారు.

కాగా, ఇవన్నీ ఒక ఎత్తు; మొన్న కోస్సీపూర్ ఆయుధాల ఫ్యాక్టరీలో జరిగిన తుపాకి కాల్పుల సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించిన వైఖరి ఒక ఎత్తు.

ఆ ఆయుధాల ఫ్యాక్టరీలో కార్మికులపై కాల్పులు జరగవలసినంతటి దురదృష్టకరమైన పరిస్థితులు ఏర్పడడం నిస్సందేహంగా శోచనీయం. అయితే, ఈ సందర్భంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వైఖరి అంతకంటె శోచనీయంగా వుంది.

ఈ కాల్పులకు నిరసనగా పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో వున్న యునైటెడ్ ఫ్రంట్ బెంగాల్ బంద్ "జరిపింది" దాన్ని ప్రభుత్వం సహజంగానే బలపరచింది. బంద్ సందర్భంలో రాష్ట్రంలో అనేక అవాంఛనీయ సంఘటనలు జరిగాయి. పెక్కు ప్రాంతాలలో కార్మిక వర్గాల మధ్య విచ్చలవిడిగా కొట్లాటలు, బాంబుల ప్రయోగాలు జరిగాయి.

శాంతిభద్రతలను కాపాడవలసిన ప్రభుత్వమే వాటిని భంగంవాటిల్లే పరిస్థితులను ప్రోత్సహించడం సమంజసమా? చేసును కాపాడవలసిన రంపె దాన్ని చేస్తే ఇక చేసేదేమున్నది? ప్రభుత్వమే సమ్మెలను, ఘెరావ్‌లను, బంద్‌లను ప్రోత్సహించడం విపరీతమైన విషయం; చరిత్రలో కనీ వినీ ఎరుగనట్టిది.

ప్రభుత్వమే ఇలాంటి చర్యలను ప్రోత్సహించడం సంఘ విద్రోహ శక్తులకు ఆటవిడుపు కాదా? వాటికి అలుసుకాదా?

ఈ విపరీత పరిస్థితిని గురించి కేంద్ర మంత్రులు కాని, ఇతరులు కాని హెచ్చరిస్తే, అది తమ అంతరంగిక వ్యవహారాలలో జోక్యమని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిరసిస్తున్నది. రాజ్యాంగరీత్యా తనకు గల బాధ్యతను పురస్కరించుకుని శాంతి భద్రతలను కాపాడలేకపోగా, రాష్ట్రంలో వున్న కేంద్రప్రభుత్వ సంస్థలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రక్షిం చ్చలేకపోతున్నది. పైగా, కొన్ని సందర్భాలలో వాటిపై దాడులను, వాటిలో సమ్మెలను ప్రోత్సహిస్తున్నది. ఇది రాజ్యాంగంలోని 256, 257 సూత్రాలు రాష్ట్ర ప్రభుత్వాలపై విధిస్తున్న బాధ్యతలను నిర్లక్ష్యంచేయడం లేదా? మరి రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, శాంతి భద్రతలను ఉద్దేశపూర్వకంగా భంగం కలిగిస్తున్నప్పుడు కేంద్రం. జోక్యంచేసుకోవడంలో తప్పేమున్నది? అది కేంద్ర ప్రభుత్వం బాధ్యత కాదా?

పాడి పంటలు

విదేశాలకు మామిడిపండ్ల ఎగుమతి అవకాశాలు

పక్కన దేశములో అనేకరకముల కూరగాయలు, పండ్లు పండుతున్నాయి. సాపిటా పీటి ఉత్పత్తి 100 లక్షల టన్నులని అంచనా వేయబడింది. ఆహారధాన్యములపరంగా పుష్కలమైన ఆహారము లభించుటకు, పీటిద్వారా విదేశీ మారకద్రవ్యమును సంపాదించుటకు ఇటీవల కూరగాయల, పండ్ల ఉత్పత్తికై ప్రత్యేక శ్రద్ధ వహించబడుతున్నది. అయితే ఇంతవరకు ఈ విషయంలో సాధించిన ప్రగతి తక్కువేనని చెప్పాలి.

1967–68లో మన దేశమునుంచి 453 లక్షల రూపాయల విలువచేసే 107, 992 టన్నుల తాజా పండ్లు, కూరగాయలు ఎగుమతి చేయబడినాయి. మొత్తము ఉత్పత్తిలో ఇది బాగా తక్కువ నని చెప్పాలి. మొత్తము ఎగుమతులలో 93 శాతము ఆగ్నేయ ఆసియా దేశములు వంపుతున్న ఉష్ణపాయలే; ఎగుమతులలో పీటి తదుపరి అరటిపండ్ల (2,813 టన్నులు). మామిడిపండ్ల (1,072 టన్నులు) వస్తాయి.

అదే విధంగా వెల్లరకపు ఉల్లిపాయలను ప్రపంచ మార్కెట్‌లో పంచి గిరాకీవుంది. పాన్‌మరాథో, రోమా రకపు టొమేటోలకు ఇటలీ, అమెరికా దేశాలలో మంచి గిరాకీవుంది. ఈ రకములను కూడా మన దేశంలో పండించవలసివుంది. ఈ విధంగా పండించేవాటిలో చీరకు, తెనుళ్ళకు దూరపు ప్రయాణమునకు తట్టుకొనగలిగే రకములను ఎన్నుకోవాలి.

మామిడిపండ్ల ఎగుమతి

ప్రపంచమంలో సాపిటా ఉత్పత్తి అవుతున్న 95 లక్షల టన్నుల మామిడి పండ్లలో 75 లక్షల టన్నులు మనదేశములోనే ఉత్పత్తి అవుతున్నాయి. మామిడి పండును ఉత్పత్తి చేసే ఇతర దేశములలో పాకిస్తాన్, థాయిలాండ్, ఫిలిప్పైన్స్, దక్షిణ ఆఫ్రికా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, క్యూబా దేశాలు కూడా వున్నాయి.

మన దేశంలో ఉత్పత్తి అవుతున్న సుమారు 1000 రకాలలో అల్ఫాన్సో, బేనిషాన్, లంగ్డా, దుస్సేరీ, బాసా, సీలం మొదలైన 12 రకాలు మ్మాత్రమే ఎగుమతి దృష్ట్యా ప్రాధాన్యత వహించి వున్నాయి. ప్రస్తుతం మహారాష్ట్ర, గుజరాత్‌ల నుంచి అల్ఫాన్సోరకపు మామిడిపండ్లు ప్రధానంగా ఎగుమతి చేయబడుతున్నాయి. బొంబాయిలో పిటిధర ఏ ఇతర రకాలకంటె బాగా ఎక్కువగా వుంది, అంతేగాక జర్మనీ, స్విట్జర్లాండు, బెల్జియమ్ మొదలైన దేశాలు ఒక ప్రత్యేక రకమును మ్మాత్రమేగాక దక్షిణాఫ్రికా, మారీ, కాంగో మొదలైన దేశముల నుంచి అనేక రకముల మామిడి పండ్లను దిగుమతి చేసుకొంటున్నాయి.

అందుచేత ఒక్క అల్ఫాన్సో రకమును మ్మాత్రమేగాక వివిధ రకముల మామిడిపండ్లను ఎగుమతి చేయాలి. దీనివలన అనేక కొత్త రకములను ఆ యా దేశముల వారికి పరిచయము చేసినట్లు అవుతుంది. ప్రస్తుతం విమానములద్వారా త్వరితగతిని పీటిని ఎగుమతి చేయుటచే దారిలో చెడిపోయే సమస్య వుండదు.

అరటి పండ్లు

మామిడిపండ్లతోపాటు అరటిపండ్లనుకూడా విదేశములలో ఎక్కువ గిరాకి వుంది. స్విట్జర్లాండ్, జర్మనీ మొదలైన దేశాలలో పీటి పండ్లను మంచి గిరాకి వుంది. మన దేశములో పంచదరపు పీటి పండ్లు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిని సౌకర్యముగా పీటిని లాభదాయకంగా ఆయా దేశాలకు ఎగుమతి చేయవచ్చును. యూరప్ దేశములో పండు తక్కువగా లభించే డిసెంబరు, ఫిబ్రవరి నెలలలో మన దేశంలో పుష్కలంగా లభించే మామిడిపండ్లను ఎగుమతి చేయుటకు మంచి అవకాశంవుంది. ఇదే సమయంలో లభించే కమలా పలాలను కూడా విరివిగా ఎగుమతి చేయవచ్చును. పశ్చిమ జర్మనీ మొదలైన దేశాలలో వీటికి ఎక్కువ గిరాకీవుంది. ఆ దేశాలలో క్వీన్ రకపు అనాస పండ్లనుకూడా విరివిగా విక్రయించవచ్చును. పొడుగు వంకాయలను, కాలిఫోర్నియా పండర్ వంటి గుండ్రని పెద్ద వంకాయలను యూరప్ దేశములలో మంచి గిరాకీవుంది.

ప్రస్తుతం మనము ఎగుమతి చేస్తూన్న వివిధ రకముల పండ్లను ఉపయోగించే పెట్టెలు సరిగాలేక పండ్లు పాడైపోతూన్నాయి. అందుచేత ఇప్పుడు ఉపయోగిస్తున్న అట్టపెట్టెలకు బదులుగా దిట్టమైన తేలిక కర్రపెట్టెలను ఉపయోగించుటవలన మధ్యలో పండు చెడిపోకుండా వుండుటకు అవకాశం ఉంటుంది. ఈ విషయాలలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పవలసిన అవసరం ఎంతైనా వుంది.

[ఐ. సి. ఎ. ఆర్.]

ఆంధ్రప్రదేశ్‌లో కాఫీ తోటల అభివృద్ధి

భారతదేశంలో కాఫీ దర్శిత 17 వ శతాబ్దంలో ప్రారంభమైంది. ఆ కాలంలో బాబూడీన్ అనే ఒక ముస్లిం యాత్రికుడు ఏడు కాఫీ విత్తనాలను మెక్కా నుంచి తెచ్చాడని వాటిని దైవక చిహ్నంగా తన వారసులకు ఇచ్చాడని ఒక గాథ తెలియజేస్తున్నది. మొదటోగా తక్కువస్థాయిలో పెంచబడి రానురాను తోటలుగా ఉన్నత స్థాయిని అందుకోడానికి భారతదేశపు కాఫీ దాదాపు ఒకటిన్నర శతాబ్దం పట్టింది. 1890 నాటికి కాఫీ సాగుదల త్వరిత అభివృద్ధిని సాధించింది. పశ్చిమ కొస్తానుంచి కాఫీ ఎగుమతులు అనాటికి ఏడాదికి 30 000 టన్నుల స్థాయి నందుకున్నాయి. ఈనాటి స్థాయిలో, పోల్చిచూసినప్పటికి అప్పటి ఎగుమతులు గణనీయంగానే భావించవచ్చు.

నేటి ఉత్పత్తి

ప్రస్తుతం భారతదేశంలో దాదాపు మూడు లక్షల ఎకరాలలో కాఫీ సాగు చేయబడుతున్నది. ప్రధానంగా మైసూరు, మద్రాసు, కేరళ రాష్ట్రాలలో చిన్న తరగతి. మధ్య తరగతి, పెద్ద తరగతి కాఫీ పెంపకందారు సుమారు 45 000 మందిచే సాగుచేయబడుతున్నది. ప్రపంచంలో కాఫీ పండించే పద్ధతిలో మన దామాషా రెండు శాతం వుంటుంది.

గత రెండు శతాబ్దాల నుంచి ఈ దేశం లోని కాఫీ ఉత్పత్తి స్థిరంగా పెరుగుతూ వచ్చింది. ప్రపంచ యుద్ధానికి పూర్వం భారతదేశంలో కాఫీ ఉత్పత్తి 10,000 టన్నులు కాగా అది 1958 నాటికి అనూహ్యంగా మరో 15.000 టన్నులకు పెరిగింది. ఆ తర్వాత పలసాయం ఇంకా ఎక్కువై ప్రస్తుతం ఉత్పత్తి 00,100 టన్నులలో వుంది.

స్వాతంత్ర్యం వచ్చాక విదేశీ మారకపు ఆర్జనలో కాఫీకి ఒక విశిష్ట స్థానం లభించింది. దేశంలో ఉత్పత్తి కబుందాదనవం నిమిత్తం 30 నుంచి 35 వేల టన్నులదాకా కాఫీ వాడబడుతున్నది. దేశవినియోగం పీటిని మీరిన మిగతా అంత ఎగుమతులకు మిగులు చేయబడుతున్నది. పంటపొలం మూలంగా విదేశమారకపు లభ్యతలు ప్రతి ఏడాది దాదాపు అరు నుంచి ఎనిమిది కోట్ల వరకు వుంటున్నవి.

ఎగుమతి చేయదగు ఉత్పత్తిని అధికం చేసే ఉద్యమంలో ఒక భాగంగా మన దేశ మారకపు ద్రవ్యారర్జనకు ప్రతి ఏడాది పెరికోట్ల రూపాయలను అదనంగా సమకూర్చే దృష్టితో ఈ ప్రణాళికాంతానికి 80,000 టన్నులదాకా కాఫీ ఉత్పత్తిని ఈ దేశంలో పెంచాలనుకుంటున్నట్లు ఆర్థికశాఖవారు తీర్మానించారు. పై లక్ష్యాన్ని సాధించేందుకుగాను అదనంగా 50, 000 ఎకరాల ప్రాంతాన్ని సాగుకింద తీసుకురావాలని సంకల్పించబడింది.

1960 లో భారత కాఫీ పరిశ్రమలో మరొక రాష్ట్రం ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా నదులకు పరివ్యాప్తమైన తూర్పు కనుమలు, కొండల ప్రాంతం కాఫీ సాగుకు అనుకూల పరిస్థితులను ప్రధానంగా ఉద్దేశించి అక్కడ 1960 నుంచి కాఫీ సాగును అభివృద్ధి చేయడానికి ప్రయత్నించారు. అప్పట్నుంచి పరిణమించింది.

యూరోపియనులు, మిస్టర్ బ్రాంసన్ (?) సంవత్సరాల క్రితం ప్రత్యేకంగా లక్ష్యం కాఫీ సాగుచేయడానికి ప్రయత్నాలు చేసినట్లు తెలుపుతున్నది.

అందుచేతనే 1960 దాకా కాఫీ పెంపకాన్ని ఎవరూ తిరిగి చేపట్టలేదు. కాఫీ సాగు ప్రారంభంలో ఆదివాసుల ఆర్థికాభివృద్ధి దృష్ట్యాను ఆంధ్రదేశ గర్వకారణంగాను 1960 సంవత్సరం పేరెత్తి కగనున్నది. ఈనాడు మనకు మారేడుమిల్లి, చింతపల్లి, మినిమలూరు, అనంతగిరి, వంగపొర అనే ఐదు కేంద్రాలలో మనకు 400 ఎకరాల మేర కాఫీ తోటలు వున్నాయి. 1961 లో 170 ఎకరాలు 1962 లో 130 ఎకరాలు, 1963 లో 100 ఎకరాల మేర కాఫీ తోటలు వేయబడ్డాయి.

ప్రాంతపు అనుకూలత

తీరాంధ్రపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలో గిట్టుబాటు బడ్జెట్టు కాఫీని పండించేందుకు సాంకేతిక అనుకూలతలను నిర్ణయించగలదానికై 1959లో కాఫీ బోర్డు నీలిగిరి పంచాన ఆధికారిగా ఈ వ్యాస రచయిత ఆ ప్రాంతాన్ని సర్వేచేయించడం జరిగింది. తీరాంధ్రపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలలో ఏజెన్సీ పర్వత ప్రాంతం వున్నది. ఇక్కడ సాపిటా వర్షపాతం 60 నుంచి 70 దాకా వుంది. దీని ఎత్తు 2,500 నుంచి 3,400 దాకా ఉన్నది. ఆందుచేత ఇవన్నీ కాఫీసాగుకు బాగా అనుకూలంగా వున్నాయి. మూడ్యరేశ ప్రాంతంలో చేపట్టిన ఈ ప్రాంతంలో సగటున సాపిటా గరిష్ఠఉత్పత్తి 81.90 నుంచి 93.60 వరకున్నా కనిష్ఠ ఉత్పత్తి 45.50 నుంచి 65.90 వరకున్నా వున్నందున దీని వాతావరణం విషయంలోను, ఎత్తు విషయంలోను మన భారతదేశంలోని కాఫీ పండే ఏ ఇతర ప్రాంతంలోనైనా పోల్చదగి వున్నది.

సాధారణంగా ఈ చేలు లోతుగాను, సూక్ష్మరంధ్రములు గలిగి సారవంతమైన అంతస్తులతో వుండడంచేత కాఫీ సాగు దలకు బాగా తగినవి. పడగలివానలు, ఆ తర్వాత చలినవి వల్లను ఈ ప్రాంతంలో కాఫీ పండడానికి బాగా దోహదపడుతాయి.

ఆదివాసుల ఆర్థిక పరిస్థితిని పెంపొందించడం

ఈ ప్రాంతాలలో కాఫీ పెంపకాన్ని ఉద్దేశించడంలో ప్రధాన కారణాలు ఆదివాసుల నీడలో జీవనవిధానానికి రంపం పీల్చుకుపోతూ చిరిగుంది. ఈ ప్రాంతంలో అర్థికంగాను, సాంఘికంగాను వెనుకబడిన ఆదివాసులు నివసిస్తున్నారు. మారుమూల ప్రాంతాలలోని కొండతెగులవారికి ఉపాధిని కలిపించడంద్వారా వారి జీవన ప్రమాణాన్ని పెంపొందించడంకోసం ఈ పథకం ఉద్దేశింపబడింది. ఎన్నో సదుద్దేశాలతో ఈ పథకం తలపెట్టబడింది. సంవత్సరం పొడుగున కాఫీ సాగుపని వివిధ పనులను కొనసాగించడానికి ప్రతి పండ ఎకరాకు కనీసం 75 మంది కూలీలవసరం ఉంటుంది. ఈ విధంగా కాఫీ సాగుపని పథకాలు ఎక్కువమందికి జీవోపాధి కలిపిస్తున్నాయి. పని తత్కాలికాలను కల్పించడమే కాకుండా, వ్యక్తి ఆదాయం రెండు నూరు రెట్లకు పెరుగుతుందని కూడా అంచనా వేయబడింది. ఈ విధంగా వీరి ఆ [illegible] నుంచి జీవన ప్రమాణాన్ని పెంపొందించడం కూడా జరుగుతుంది. పై ఆర్థిక ప్రయోజనాలకు అదనంగా తక్కువ గృహవసతి, కుటిలమైన సంచనీరు, తదితర పారిశుద్ధ్య సదుపాయాలు కూడా సమకూర్చబడ్డాయి.

కాఫీ సాగువల్ల నేల కోరివేత నిరోధం

కాఫీ మొక్కల పెంపకంలో ఎకరానకు 600 నుంచి 800 వరకు కాఫీ మొక్కలను నాటి. వాటికిరోదు అందులో నాల్గవ వంతు చెట్లనీడన పెరిగే పేరే మొక్కలను నాటడం జరుగుతుంది. దాంచి వీరసింగు. కాంటుర్ ప్లాంటింగులవల్ల ఈ పరితలాన్ని నీటి ప్రవాహం అరికట్టబడుతుంది. ప్లాంటన్ కాఫీ భూమిపై ప్రత్యక్షంగా వాన పడకాన్ని నిరోధించడం మ్మాత్రమే కాక నేల కుదుళ్ల ద్వారా భూసారకణాలు బయటిస్తుంది. ఇలాంటి పరిస్థితులలో భూసారకణాలు విడిపోవడం, కొట్టుకపోవడం సాధ్యంకాదు. ఈ విధంగా భూమి కోరివేత చెప్పుకోతగ్గ రీతిలో నిరోధింపబడింది.

రోడుతేక మార్పిడి వ్యవసాయం లాగా దెబ్బతిన్న కొట్టుకపోయిన భూభాగాలను బాగుపరిచడానికి కూడా కాఫీ మొక్కల సాగు తోడ్పడుతుంది కూడా మనం చెప్పవచ్చు. ఏడాది ఏడాది దీన్ని చెట్ల నుంచి చేతులతో కిట్టల్స్ చేయడం శ్రమతో వ్యవసాయ సాగు అలవాటును అలవరుచుకోవడం. భూమిలో సైక్లోలలలో యూరోపియన్ పిల్లవడం ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవడానికి ఎన్నో విలువకలుగుతుంది. దేశీయప్రజలకు బాగా నిదానమైన ఈ వర్గపద్ధతి మరియు వంతమైన పరిశీలనకు పాల్పడడానికి అనేక దశాబ్దాలు పట్టుతుంది కనుక అంగీకరించరు. కాని ప్రస్తుత పరిస్థితులలో పోలుపుగా పెట్టుకున్న భూమిని బాగుచేయడానికి ఇది ఒకటే మార్గం అన్న వాస్తవాన్ని మాత్రం ఒప్పుకోతప్పదు.

కాఫీకి సంబంధించిన ఆర్థిక విషయాలు

నాట్లువేసిన మూడు సంవత్సరాలకు కాఫీ కాపుకు వస్తుంది. ఈ మూడేండ్లలోను ఎకరాకు సాగు ఖర్చులుకింద రు. 15,000 నుంచి రూ. 20,000 వరకు పెట్టబడి పెట్టవలసి వుంటుంది. నాలుగో ఏటా, అయిదో ఏటా నాలుగు నుంచి ఆరు హండ్రెడు వెయిట్లు దిగుబడి అవుతుందని అనుకోవచ్చు. ఎనిమిదవ సంవత్సరం నుంచి పూర్తలు బాగా పెరిగి పగటున ఎకరానికి సంవత్సరానికి ఎనిమిది నుంచి పది హండ్రెడు వెయిట్ల దిగుబడి లభిస్తుంది. ప్రస్తుత ధరల ప్రకారం కాఫీని ప్రతి హండ్రెడు వెయిట్లకు రు. 150 నుంచి రు. 180 వరకు ఆదాయం లభిస్తుంది. నాలుగవ సంవత్సరం నుంచి సాగుకొనసం అయ్యే ఖర్చులుకింద ఎకరానికి రు. 500 నుంచి రు. 700 వరకు ఖర్చవుతుంది. ఈవిధంగా ఒక్కొక్క ఎకరానికి రూ. 800 నుంచి 800 వరకు ఆదాయం వస్తుంది. అట్టి లాభదాయకమైన ఆదాయాలు జాగ్రత్తగాను, గిట్టుబాటుగాను పెంపకం చేస్తే, శాస్త్రీయంగా ఓర్పుతోను మ్మాత్రమే లభ్యమౌతాయని ఈ సంధర్భంలో స్పష్టపరచవలసిన అవసరం వుంది.

రాష్ట్రంలో కాఫీ దిగుబడి

1961 జూన్‌లో 170 ఎకరాలలో వేసి బడిన కాఫీచెట్లు 0.75 అంగుళాల నుంచి 1.30 అంగుళాల మేరకు వర్షం పడ్డందువల్ల 1968 ఏప్రిల్‌లో దిగుబడులు కొత్తగా కోతకు వచ్చిన ఈ పండ వల్ల 6 టన్నుల శుద్ధమైన కాఫీ దిగుబడి కాగలదని అంచనా వేయబడింది. రాబోవు సంవత్సరంలో ఎండకొద్దీ కొత్తమొక్కల ప్రోత్సాహకరంగా వుంది. వచ్చే పంటకల్లా సుమారు రెండులక్షరూపాయల విలువగల 60 టన్నుల దిగుబడి వుండగలదని భావించబడుతున్నది. ఈ పథకం క్రింద ఇప్పటి వరకు 400 ఎకరాలలో నాట్లు వేసిన కాఫీ వచ్చే నాలుగేసంవత్సరాలలో కాపుకు వచ్చి సుమారు రు. 5,12 లక్షల ఆదాయం వచ్చి 160 టన్నులకాఫీ దిగుబడి కాగలదని భావించబడుతున్నది. పై పంటను పోషించడానికి ఏడాదికి సుమారు మూడువందల 3 03 లక్షల ఖర్చు అవసరమవుతుంది.

1964 జూలైలో ఈ నాటికు సంబంధించిన కాఫీ బోర్డు పరిశోధన సంచాలకుడు డాక్టర్ ఎ.డి.పోక్నప్పను ఈ పొలాలు చుట్టుపక్కలను, నిండు అభివృద్ధిని గాంచాయి. అయితేచేసిన పరిశీలనలను. ఈ ప్రాజెక్టు కేంద్రాల్లో కాఫీ పండించిన సాంకేతిక అంశాల మీదను అధారపడి అవసరాన్ని రాష్ట్రంలో కాఫీకి ఉజ్వల భవిష్యత్తు వుందని జోస్యం చెప్పారు.

కాఫీ బోర్డు అధ్యక్షులు హెచ్. నీలకాంతరెడ్డి 1963 డిసెంబరులో దక్షిణ భారత సంయుక్త పెంపకందార్ల సంఘాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాఫీ పెంపకాన్ని గురించి ఈవిధంగా అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఒక కాఫీ ప్రాంతాన్ని చూసే అవకాశం ఈ మధ్య నాకు లభించింది. నేను చూసిన కాఫీ మొక్కల పెరుగుదల, ఆరోగ్యాన్నిబట్టి ఆ ప్రాంతములో కాఫీ సాగుకు ఉజ్వల భవిష్యత్తు వుందని నేను భావిస్తున్నాను.

ఈ విధంగా మన రాష్ట్రంలోకి కాఫీ వచ్చింది. ఇది విదేశ మారక ద్రవ్యాన్ని సంపాదించడం మ్మాత్రమేకాక, మన కొండ వాసులవారి ఆర్థిక అభివృద్ధికి కూడా తోడ్పడుతున్నది.

కంకిపాడు ప్రాంతంలో కృష్ణాప్రత్తి సాగు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుగొప్పుల, ఏప్రిల్ 13— కంకిపాడు ప్రాంతంలో ఈ ఏడాది ఎ. సి. 122 కృష్ణా ప్రత్తి విస్తారంగా సాగు జరిగినదని, దు2,800లదుసద్వీడీ కింద రైతులకు అందచేయడం జరిగినదని కాటన్ క్రాప్ అసిస్టెంట్ శ్రీ జి. వి. కృష్ణారావు తెలియచేశారు.

గత సంవత్సరం పి. 216 ఎస్ రకం ప్రత్తి సాగు జరిగినదని, ఈ సంవత్సరం అదనంగా ఎ. సి. 122 ప్రత్తిని కూడా సాగుచేసారు. పంట తదుపరి పేరాని, కంకిపాడు, పోలవరం, లోపలూరు, తిరుగొప్పులలో రెండు రకాల ప్రత్తి తోటలు పేరాని శ్రీ కృష్ణారావు అన్నారు.

అసిస్టెంట్ కాటన్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు శ్రీ ఆర్. నరసింహారావు కంకిపాడు ప్రాంతంలోని ప్రత్తి తోటలను పరిశీలించి హర్షం వెలిబుచ్చారు.

బందరు రోటరీ క్లబ్బు

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఏప్రిల్ 13—స్థానిక రోటరీ క్లబ్బు సభ్యుల సమావేశం క్లబ్బు ప్రెసిడెంటు డాక్టరు తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన మొన్న జరిగినది.

నూతన సంవత్సరానికి క్లబ్బు అధ్యక్షులుగా డాక్టర్ ఎస్. ఏ. ఎస్. పాండురంగారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. వి. రామకృష్ణ కాంత్రి, సెక్రటరీగా శ్రీ అడపా దాజీరావు నాయుడు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ వి. వాసుదేవరావు, కోశాధికారిగా శ్రీ పంకా యల సుబ్బారావు, సార్జంట్ ఎట్ అరమ్స్‌గా శ్రీ ఎం. వి. సీతాపతిరావు ఎన్నికయ్యారు.

శ్రీయుతులు డాక్టరు తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, పి. జగన్మోహనరావు, పెద్దా గోపాలకృష్ణయ్య, డాక్టరు మెగిలిశెట్టి సుబ్బారావు, వి. కృష్ణబాబుగా, టి. రామచంద్రరావు, టి. వి. శాస్త్రారావు, టి. రాధాకృష్ణ రెడ్డిగా ఎన్నికయారు.

బులిటిన్ ఎడిటరుగా శ్రీ ఆర్. టి. ఎస్. ఎస్. వాసుదేవకర్త వ్యవహరిస్తారు.

పృథ్వీరాజ్‌కపూర్ జన్మదినోత్సవం

బందరు, ఏప్రిల్ 13—స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాసమితి అధ్వర్యాన లయన్స్‌క్లబ్బు గోర్నెస్ జూబ్లీహాలులో సమితి ప్రెసిడెంటు శ్రీ కోకా నారాయణస్వామి నాయిడు అధ్యక్షతన "నడ్డు మూడు" శ్రీ పృథ్వీరాజ్‌కపూర్ 64 వ జన్మదినోత్సవం మొన్న జరిగినది.

వృద్ధ రంగస్థలనటుడు శ్రీ విన్నకోట ఉదయభీమరాజు ప్రసంగిస్తూ, ప్రతినటుడు శ్రీ పృథ్వీరాజ్ పాపులర్యాన్ని, క్రమశిక్షణను అలవరచుకోవలెనన్నారు. శ్రీ పాలపర్తి సీతారామారావు ఆనన్యసీమా, భారత చరిత్ర శ్రీ పృథ్వీరాజ్‌కపూరు ప్రధాన పాత్రలు ధరించి చరిత్రలకు జీవంపోశారన్నారు.

సభలో శ్రీ మల్లాది సూరిబాబు, శ్రీ పి. ఎస్. నారాయణ మాట్లాడారు. శ్రీ గజ్జల వెంకట వీరరాఘవస్వామి లేనిటిపిందు చేశారు. శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు వందనసమర్పణం చేశారు.

1967 ఆగస్టు నెలలో మైసూరు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎక్సైజ్ సర్వీసు కేడర్, రిక్రూట్‌మెంట్ రూల్సును సంబంధించి తాత్కాలికంగా చేసిన మూడు ఉత్తర్వులు రాజ్యాంగంలో వి 14, 16 విధిధనలకు విరుద్ధంగా వున్నవని మైసూరు హైకోర్టు 11వ తేదీన కొట్టివేసింది.

కొత్త చదును పట్టె

మోట్ట చేస్యంలోను, దంవ చేస్యంలోనుకూడా పొలాన్ని చదును చేయడానికి వచ్చిన ఒక పద్ధతిని చదును పట్టెను కటకోలని కేంద్ర పరి పరిశోధన సంస్థవారు రూపొందించారు.

ఈ చదును పట్టెలో రెండు ప్రక్కచెక్కలు వుంటాయి. వాటి మధ్య కొత్త ఏటవాలుగా ఒక పలక బిగించి వుంటుంది. ఈ పలక నేలను తాకే కొనను ఇనువలెను తాపడం చేసి వుంటుంది. ఈ చదును పట్టెను రవాణా చేసేటప్పుడు ప్రక్కచెక్కలను మడిచి పెట్టడానికి వీలుంటుంది.

పట్టిగడ్డలు, కిడ్డలూ వున్న పొలాలలో అయితే ఇవి తన పదునైన అంచుతో వాటిని బాగా చీరుకొనుతుంది. పొలాన్ని దమ్ము చేస్తున్నప్పుడు వాడితే ఇది చక్కగా చదును చేస్తుంది.

పుచ్చుపురుగు నుంచి సెనగపైరు రక్షణ

పుచ్చుపురుగు అనేక రాష్ట్రాలలో సెనగ పైరును హాని కలిగిస్తుంటుంది. ఈ పురుగు అంపరిస్తున్న మొక్కలను, వాటి పేళ్ళను కొరికివేస్తుంది. దీని పరితంగా పైదును మళ్ళీ చివి తవని వుంటుంది. ఇట్టివంటి సమయం వాట్లకుండా అల్రిన్ రెండుశాతంగాని, డి. హెచ్. పి పిశాతం గాని హెక్టారుకు 25 కిలోగ్రాముల చొప్పున చల్లాలి. ఇలా చలితే పురుగుని అదుపులో వుంచ వచ్చని వంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంవారు జరిపిన పరీక్షలవల్ల తెలిసింది.

లెగుమినజాతి పైర్లకు డై అమ్మోనియం ఫాస్ఫేటు మంచిది

లెగుమినజాతి (కాయ ధాన్యపు) పైరుకు డై అమ్మోనియం ఫాస్ఫేట్ దాం మంచిది. దీనిలో నత్రజని, భాస్వరాలమూ వున్నాయి. ఈ భాస్వరాన్ని పరితంగా మొక్కల వేళ్ళ దొరిపెలలో సూక్ష్మజీవులు నేల లోపల ఇతోధికంగా నత్రజనిని తయారు చేయగల్గుతాయి. ఈ ఎరువు వేయగానే మొదట ఇందులోని నత్రజని పైరు తక్కువగా పెరగ వారంభించేటట్టు చేస్తుంది.

పచ్చియాకు ఎరువుకై అమెరికన్ జీలుగ

అమెరికన్ జీలుగమొక్కలను పచ్చియాకు ఎరువుగా వేస్తే గోధుమ దిగుబడి 25 శాతం పెరుగుతుందని. పంజాబు వ్యవసాయ విశ్వవిద్యాలయం (లుధియానా) వారు కనుగొన్నారు. అమెరికన్ జీలుగను పెంచడానికి అధికంగా లోకేమీ అక్కర్లేదు. దానిని మొక్కజొన్న వరుసల మధ్య పెంచవచ్చును. మొక్కజొన్న పైరుకోశాక ఆ జీలుగ మొక్కలను పొలంలోకి వదిలివ్వాలి. మూడు వారాలపాటు విడిచిపెట్టివ్వాలి. ఆ తర్వాత గోధ

పీకింగ్ అనుకూలమైన అజ్ఞాత నాగ వర్గాల వైఖరులలో మార్పు

కోహిమా, ఏప్రిల్ 13—

అజ్ఞాత నాగ నాయకులలో పీకింగ్ అనుకూలమైన "ఫెడరల్ గ్రూప్" వర్గంలో కొంత పునరాలోచన జరుగుతున్నట్టు నిన్న ఇక్కడ శాంతి పరిశీలక బృందం కన్వీనర్ డాక్టర్ ఎం. ఆరామ్ తెలియజేశారు.

ఎరువుల దిగుమతి 210 కోట్ల మేరకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— 1969—70 వ సంవత్సరంలో రసాయనపు ఎరువులను దిగుమతి చేసికొనడానికి 210 కోట్ల రూపాయల మేరకు విదేశ మారకద్రవ్యాన్ని కేటాయించగలరని భావిస్తున్నారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న ఎరువులు, వాటికిగల గిరాకీకి మధ్య లేదాను తొలగించడానికి ఇట్టి ఖర్చు అవసరమని అభిప్రాయపడుతున్నారు.

దిగుమతులలో అధికభాగం యూరియా, అమోనియం సల్ఫేట్, కాల్షియం అమోనియం నైట్రేట్ల రూపంలో వుండగలదు.

నైట్రోజన్, పాస్ఫేట్ల కొరతను నివారించడానికి మిశ్రమపు ఎరువులను కూడా పరిమితంగా దిగుమతి చేసికొనగలదు.

కొత్త ప్లాంటుల అవసరాలను తీర్చడానికి ఎన్. పి. కె. మిశ్రమపు ఎరువులను కూడా పరిమితి చేసికొంటుంది.

వ్యవసాయ కార్యక్రమాలలో రసాయన ఎరువుల వినియోగంలో వివిధోద్యమం కొరకు దిగుమతి చేసికొంటారు.

బెంగాల్ బంద్‌పై శ్రీ చవాన్ వ్యాఖ్య

కమ్యూనిస్టుపార్టీ ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— ఏప్రిల్ 10 వ తేదీన బెంగాల్ బంద్ జరిగిందని హోం మంత్రి శ్రీ చవన్ మొన్న లోకసభలో ప్రకటించడంపై కమ్యూనిస్టుపార్టీ నిన్న తీవ్రమైన ఆందోళన వ్యక్తపరిచింది.

సత్వర బెంగాల్ యునైటెడ్ ప్రంట్ ప్రభుత్వంపై విస్కారణంగా హోం మంత్రి ఆరోపణలు చేశారని, అయితే కార్మికులను "హత్య" చేసిన విషయంపై జర్జిత్ మాట అనలేదని కూడా పార్టీ ఒక తీర్మానంలో పేర్కొన్నది.

కమ్యూనిస్టుపార్టీ ఎనిమిది రోజుల నుంచి జరిపిన సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది.

బెంగాల్‌లో పోలీసు చర్యల దర్యాప్తును రాష్ట్రించే కమిషన్ నియామకం

కలకత్తా ఏప్రిల్ 13— 1967 నవంబరు 20 వ తేదీన బెంగాల్ ఐక్య సంఘటన మంత్రివర్గం బర్తరఫ్ అయినప్పుడు ఐక్య సంఘటన ప్రారంభించిన ఉద్యమాన్ని అణచడంలో పోలీసులు ప్రదర్శించిన దౌర్జన్యాలను దర్యాప్తు చేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం త్వరలో దర్యాప్తు సంఘాన్ని నియమించగలదని నిన్న ఇక్కడ హోంశాఖ ప్రతినిధి తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రతి ఏడాది మే ఒకటి సెలవు

కలకత్తా, ఏప్రిల్ 13— ప్రతి సంవత్సరం మే ఒకటవ తేదీన సెలవు దినంగా పశ్చిమబెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వం ప్రకటించింది.

ఈ విషయంపై ప్రభుత్వం ఒక వక్రత ప్రకటన చేస్తూ, మే ఒకటినాడు తన పనివాళ్లకే పని చేయించినందుకు ఏదుకాణదారుకైనా అవాడు ఎంచేసినందుకు రోజున్న అధిక వేతనం చెల్లించాలని వివరించింది.

అస్పృశ్యతా సమస్య పరిశీలనకు సభ

శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన సన్నాహక సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— అస్పృశ్యత సమస్యకు సంబంధించి ఒక సభ ఏర్పాటు చేసే విషయం శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన ఇక్కడ ఒక సన్నాహక సంఘం ఏర్పాటుచేశారు.

సంఘం ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, సభ అస్పృశ్యత నిర్మూలనకు సంబంధించిన చట్టం శక్తివంతంగా, సంపూర్ణంగా అమలుచేయడానికి అవసరమైన చర్యలను సూచిస్తుంది అస్పృశ్యతకు సంబంధించి దేశంలోని వివిధ ప్రాంతాల పరిస్థితులపై సంఘం పరిశీలన జరుపుతుంది.

హరిజనులు, గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను సభ రూపొందించగలదు.

గ్రహాంతర యానంలో ప్రయోగాలు

సోవియెట్ యూనియన్ కొత్త కార్యక్రమం

మాస్కో, ఏప్రిల్ 13 — చంద్ర, శుక్ర, అంగారక గ్రహాలకు యాత్రలు జరపడానికి వీలుగా భూమిచుట్టూ తిరిగే వేదికలమీద రోదసీనౌకల సమాగమాన్ని సాధించడానికి సోవియెట్ యూనియన్ తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నట్టు రోదసి పరిశోధన బోర్డు వైస్ ఛైర్మన్ బోరిస్ ఒరిసోవ్ నిన్న తెలియజేశారు.

అంతర్జాతీయ రోదసీ పరిశోధన దినోత్సవం సందర్భంలో ప్రత్యేక వ్యాసంగా ప్రచురితమైన ఒక ఇంటర్వ్యూలో శ్రీ ఒరిసోవ్ సోవియెట్ యూనియన్ చంద్రమండలానికి మానవుని పంపే ప్రయోగాన్ని నిర్వహించడం ఎప్పటిలోగా సాధ్యపడగలదో సూచించలేదు.

సోవియెట్ రక్షణ మంత్రిత్వశాఖ వార్తాపత్రిక "క్రాస్నాయా జెద్జా" ఈ ఇంటర్వ్యూను ప్రకటించింది.

తాము పరిశోధనలు కొనసాగించగలమని, కొత్త ప్రయోగాలు జరపడానికి సంసిద్ధం కాగలమని ఒరిసోవ్ తెలియజేశారు.

క్రిందటి జనవరిలో తమ్మలో రెండు సోయుజ్ రోదసీ నౌకలను అనుసంధించి, ఒక నౌకలో నుంచి మరొక దానిలోకి మనుష్యులను మార్చే ప్రయోగాలను నిర్వహించిన సమయం రోదసీ యాత్రికులలో శ్రీ ఒరిసోవ్ ఒకరు.

భూమి చుట్టూ తిరిగే సోయుజ్ నౌకలను అనుసంధానం చేయడం సుసాధ్యమని ఆ ప్రయోగం ద్వారా రుజువైనట్లు సోవియెట్ రోదసీ కార్యవేత్తలు భావిస్తున్నారు.

భూమి చుట్టూ తిరిగే సోయుజ్ నౌకలను అనుసంధానం చేయడం సుసాధ్యమని ఆ ప్రయోగం ద్వారా రుజువైనట్లు సోవియెట్ రోదసీ కార్యవేత్తలు భావిస్తున్నారు.

భెన్సా వర్గం నాయకుడు జామీర్ ప్రకటన

కోహిమా, ఏప్రిల్ 13— పీకింగ్ అనుకూలమైన నాగ అజ్ఞాతవర్గాలలో మరొకటైన భెన్సా గ్రూప్ నాయకుడు ఇమ్ నోమ రెన్ జామీర్ విరుగు కలిగిస్తున్న నాగ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న అభిప్రాయాన్ని ప్రకటించినట్టు తెలియవచ్చింది.

భారత ప్రభుత్వంతో న్యాయమైన రాజకీయ పరిష్కారాన్ని తీసుకురావడానికి నాగ జాతి ప్రజలు సమైక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

రక్షణ వ్యవహారాల పరిశీలక బృందం చర్చలు

పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎన్. ఎన్. మిశ్రా నాయకత్వాన ఏర్పాటైన రక్షణ వ్యవహారాల పరిశీలక బృందం తన రెండు రోజుల సర్వేపనిపై మొన్న ఇక్కడికి వచ్చింది. ఈ బృందం నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ హోకిషె సెమాల్ ఆయన మంత్రివర్గ సహచరులతో సమావేశం జరిపింది.

తర్వాత ఈ బృందం పై వికాదికారులతో వివిధ రక్షణ సమస్యల గురించి చర్చలు జరిపింది.

నాగభూమి సమస్యను పరిష్కరించడానికి రాజకీయ సంప్రతింపులను పునరుద్ధరించే విషయమై తమ వైఖరిని గురించి నూతన దృక్పథంతో ఈ వర్గం పరిశీలిస్తున్నట్టు డాక్టరు ఆరామ్ సూచించారు.

చెకోస్లొవేకియా, అస్సాం ప్రాంతాలను సందర్శించింది. ఫెడరల్ గ్రూప్ నాయకులతో సమావేశం జరిపి వచ్చిన విదేశ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ డాక్టరు ఆరామ్ ఈ విషయాన్ని చెప్పారు.

విప్లవవర్గం నాయకులు జుగ్ హాట్ మజాయ్, వాంగ్ట్ సూలు తమ వైఖరిని ఇప్పటికే మార్చుకొన్నారని, స్వతంత్ర నాగరాజ్యం నిర్మాణంపై వాడు ఇప్పుడు పట్టుపట్టడంలేదని అయన చెప్పారు.

భారత ప్రభుత్వానికి నాగవర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని తనుగా సడం పట్ల వాడు ఆసక్తిని చూపుతున్నట్టు ఆయన వెల్లడించారు.

ఇది ఇలావుండగా ట్యుయన్‌సాంగ్ జిల్లాలో మరి నల్గురు అజ్ఞాతనాగ వర్గం సభ్యులు తమ ఆయుధాలతో అధికారులకు లొంగిపోయినట్లు నిన్న ఇక్కడకు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

మైసూర్‌లో వ్యవసాయ విప్లవం

ముఖ్యమంత్రి వివరణ

బెంగుళూరు, ఏప్రిల్ 13— రాష్ట్రంలో ఇటీవల వ్యవసాయం విప్లవం వస్తున్నట్టు కానుగమనించినవి మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నిన్న ఇక్కడ అన్నారు.

ఆయన మైసూర్ రాష్ట్ర రైతుల సదస్సుకు అధ్యక్షత వహించారు.

పేదల పరిస్థితులకు ఆర్థిక వనరులు సమీకరించడానికి పెక్కు ప్రయత్నాలు చేస్తున్నట్టు శ్రీ పాటిల్ చెప్పారు.

పేదవారు పరిస్థితులు కేటాయింపులు చేయడానికి ఇతర అభివృద్ధి పథకాలకు కేటాయించిన ధనాన్ని మళ్లించడానికి కూడా రాష్ట్రం వెనుకాడలేదని ఆయన అన్నారు.

బాణిజ్య ప్రసారాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఆకాశవాణి మద్రాస్, తిరుచ్చి కేంద్రాల ద్వారా తమిళనాడ్ ప్రజలనుద్దేశించి రేడియో, సమాచార శాఖ మంత్రి శ్రీ టి. కె. గుర్బాల్ తమిళంలో ప్రసంగించినట్టు మద్రాసు వార్త.

"ఉత్తరాదివారు దక్షిణాది భాషలు నేర్చుకొనాలి"

రాయ్‌బరేల్లి సభలో ప్రధాని హితవు

రాయ్‌బరేల్లి, ఏప్రిల్ 13—

దక్షిణ దేశ భాషలను నేర్చుకొనవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిర నిన్న ఉత్తరదేశ వాసులకు హితవు చెప్పారు.

సవిధాంమైన ఈ ఉపఖండంలో ఏ ప్రాంతపు ప్రజలు కూడు నష్టదాయకమైన స్థితిలో వున్నారని భావించకుండా పురోగతికి భాషల అర్యయనంలో ఒడుపును ఉత్తర, దక్షిణ దేశవాసులు సమానంగా భరించాలని కూడా అమె అన్నారు.

కమలా నెహ్రూ నర్సింగ్ హోమ్‌కు శంకుస్థాపన చేస్తూ ప్రధాని అలా పేర్కొన్నారు.

ఈ పాఠశాలను భారతీయ సేవా సంస్థాన వారు నిర్వహిస్తున్నారు.

దక్షిణాత్యులు జాతీయ భాష అయిన హిందీని నేర్చుకొనవలసి రాగా ఉత్తరదేశ వాసులు దక్షిణ భాషలను నేర్చుకొనడం సముచితం కాగలదని అమె సూచించారు.

ఉర్దూ భాషను బోధించడంలేను, అభివృద్ధి చేయడంలో ప్రోత్సహించాలని, ఆ భాష సజీవమైన మధురభాష అని కూడా ప్రధాని అన్నారు.

అమె తమ నియోజకవర్గంలో పర్యటించారు.

ఉత్తర ప్రదేశ్‌లో మధ్యంతరం ఎన్నికలు జరిగిన తరువాత తమ నియోజకవర్గమైన రాయ్‌బరేల్లిలో ప్రధాని ఇందిర పర్యటించడం ఇదే ప్రథమం.

నిక్కా సభలో ప్రసంగిస్తూ, విద్య ఆర్థిక, సామాజిక సమస్యలను ప్రస్తావించారు.

కేవలం ఆర్థికరంగంలో అభివృద్ధిని సాధిస్తే చాలదని, అవియోగి ని ఇతర వర్గాలున్న దేశాలతో సమాన స్థాయికి చేరాలని, దీనిని సాధించడానికి దేశంలో అత్యవసర్యే శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఉత్పత్తి పెంచాలని అమె సూచించారు.

ఆర్థికాభివృద్ధికి అహోరాత్రులు పాటుపడుతూ సమాజంలో అసమానతలు తొలగించి సమిష్టి సంక్షేమం సాధించడం ఒక్కటే రాజ్యాంగబద్ధమైన పద్ధతి అని, భవిష్యత్తులో వివాదాలను పరిష్కరించే సమిత్తం గవర్నర్ విదేశీయాధికారాలను కూడా నిర్వర్తించగలదని ఆయన సూచించారు.

విధుల కేటాయింపుకు సంబంధించి రాష్ట్రాలకు సంతృప్తికలిగే విధంగా వాటిని క్రమబద్ధం చేసే విధిత్రం ఫైనాన్స్ కమిషన్‌ను ఆర్థికం చేయాలని ఆయన చెప్పారు.

'తెలుగు దేశం రెండుగా వుండడమే మంచిది'

చింతపల్లిపాడు సభలో ఆచార్య రంగా స్పష్టీకరణ

గుంటూరు, ఏప్రిల్ 13— ఇక్కడకు సమీపాన గల చింతపల్లి పాడులో జరిగిన బహిరంగ సభలో అఖిల భారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు ఆచార్య ఎన్. జి. రంగా ఇటీవల ప్రసంగిస్తూ, "1955లోనే తెలంగాణా వేరుగా ఉండడం మంచిదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చాను. అలాకాదని కలసిన కలయికను కూడా కాంగ్రెసు నాయకత్వం స్థిరపరచలేక, ప్రజలమధ్య కలతలను అనుమానాలను పెంచినది. ప్రస్తుత దేశ పరిస్థితులనుబట్టి తెలుగుదేశం ఒక్క రాష్ట్రంగా ఉండడంకంటే రెండుగా ఉండడమే మేలు" అని అభిప్రాయపడ్డారు.

"ఇద్దరు ముఖ్యమంత్రులు వేరువేరుగా ప్రాజక్టులకు, కోటాలకు, అభివృద్ధి కార్యక్రమాలకై కేంద్రంపై తగవులాడవచ్చు. ప్రాంతీయ అభివృద్ధిని సాధించుకోవడానికి వేరువేరు ప్రభుత్వాలు ఎక్కువగా ఉపయోగపడవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.

"పొగాకు సమస్యలను శ్రీ రంగా ప్రస్తావించి, రైతులు కేంద్ర ప్రభుత్వంపైన పోరాటానికి సిద్ధపడితేనే వినా సమస్యలు పరిష్కారం కావని హెచ్చరించారు.

సభకు కాసనసభ్యులు శ్రీ కందిమళ్ళ బుచ్చయ్య అధ్యక్షత వహించారు.

రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ, "ప్రస్తుత పరిస్థితులకు బాధ్యత వహించవలసినది ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డియనుప్రభుత్వంమాత్రమే" అని స్పష్టీకరించారు.

శ్రీయుతులు బి. వి. శివయ్య, ఎం. రామమూర్తి, మూలెంపాటి వెంకయ్య ప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు.

హుజూరాబాద్‌లో విద్యార్థుల అరెస్టు

హుజూరాబాద్, ఏప్రిల్ 13— కొమ్మిదవ తేదీన ఇక్కడ విద్యార్థి నాయకుడు శ్రీ ఎన్. సుధాకర్ రెడ్డితో సహా అరుగురిని అరెస్టుచేశారు.

వీరు ప్రత్యేక తెలంగాణావాదులు.

'కేంద్రానిది ఏకపక్ష నిర్ణయం'

శ్రీ కృష్ణమోహన్ విమర్శ

సందిగామ, ఏప్రిల్ 13— రాష్ట్ర జన సంఘం నాయకులు శ్రీ కొమరగిరి కృష్ణమోహన్ వేదాంత ప్రకటనచేస్తూ తెలంగాణా విషయంలో కేంద్ర ఉన్నతాధికార సంఘాన్ని విడుదిమిందడం హర్షణీయమే అయినప్పటికి, ప్రస్తుత పరిస్థితులలో అది సంపూర్ణ పరిష్కారం మాత్రం కాదన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజల మధ్య పరస్పర అవగాహనకోసం, సమైక్యతకోసం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తక్షణమే తమ పదవినుంచి వైదొలగడం అత్యంతావశ్యకమని అయన తమ ప్రకటనలో స్పష్టీకరించారు.

ఏకపక్షంగా కేంద్రం తన నిర్ణయాలను ప్రజలపై రుద్దడం శోచనీయమైన విషయమని, ఈ విషయంలో రానున్న విపరిణామాలకు కేంద్రమే పూర్తి బాధ్యత వహించవలెనని శ్రీ కృష్ణమోహన్ హెచ్చరించారు.

వరంగల్లు జిల్లా కాంగ్రెసు సమావేశం

వరంగల్లు, ఏప్రిల్ 13— తెలంగాణా ఆందోళనగురించి, చర్చించి తగు నిర్ణయాలను తీసుకోవడానికై వరంగల్లు జిల్లా కాంగ్రెసు సర్వసభ్య అసాధారణ సమావేశం 19వ తేదీ ఉదయం 11 గంటలనుంచి హనుమకొండలో జరుగుతుందని పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కె. వెంకట్రామారెడ్డి తెలియచేశారు.

సమావేశానికి సర్వశ్రీ కాకాని వెంకటరత్నం, జె. చొక్కారావు, కొండా లక్ష్మణ్ బాపూజీ, డాక్టరు ఎం. చెన్నారెడ్డి ప్రభృతులు హాజరవుతారు.

కదిరి మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

కదిరి, ఏప్రిల్ 13— అనంతపురంజిల్లా కదిరి మునిసిపల్ కౌన్సిల్‌వారు మొన్న చెయిర్మన్ శ్రీ కె. వి. నారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఈ కింది విధంగా తీర్మానించారు.

"ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికే కాక, సోదర తెలంగాణా ప్రజల అభివృద్ధికికూడా గొడ్డలి పెట్టు కాగలదు. కనుక, ఆ వివాదం అవాంఛనీయం. ఆంధ్ర ప్రజలకు అరిష్టదాయకం"

"ప్రాంతీయ అసమానతలను తొలగించి రాష్ట్ర ప్రజలలో భావ సమైక్యత, సోదర భావం పెంపొందింపచేయడానికి తెలంగాణా ప్రజలకు ఇచ్చిన హామీలను, పెద్దమనుష్యుల ఒప్పందాలను వెంటనే అమలు జరపాలి"

"కరవు కాటకాలకు నిలయమైన రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి." వెళ్ళారు.

వర్తమాన దేశాల ఎగుమతుల ధరల స్థిరీకరణ

పియర్సన్ కమిషన్ నిర్ణయం

కౌలాలంపూర్, ఏప్రిల్ 13— వర్తమాన దేశాలు ఎగుమతిచేసే సంప్రదాయక వస్తువుల స్థిరీకరణకు చర్యలు గైకొనాలనే మౌదానను ప్రపంచ బ్యాంకు నియమించిన పియర్సన్ కమిషన్ అమోదించింది.

ఈ విషయం మలేసియా వాణిజ్యశాఖ మంత్రి డాక్టర్ టిమ్ స్వియన్ వెల్లడించారు. పియర్సన్ కమిషన్ సమావేశం ఇటీవల సింగపూరులో జరిగింది.

కంబోడియాతో అమెరికా దౌత్య సంబంధాలు

పునరుద్ధరణకు ప్రయత్నాలు

వాషింగన్, ఏప్రిల్ 13— కంబోడియాలో మూడేళ్ళ క్రితం రద్దు అయిన దౌత్యసంబంధాల పునరుద్ధరణకు అమెరికా కొత్తగా నిన్న చొరవ తీసుకొన్నది.

కంబోడియా సర్వసత్తాక ప్రతిపత్తిని, ప్రాదేశిక సమగ్రతను, తాటస్థ్యాన్ని పరిహరించడం అమెరికా గుర్తిస్తుందని ఆస్ట్రేలియన్ రాయబారి ద్వారా కంబోడియాకు పంపిన సందేశంలో అమెరికా హామీనిచ్చింది.

ఇండో-నేపాల్ సంబంధాల అభివృద్ధి

ఖట్మండూ కాన్సుల్ జనరల్ వివరణ

కలకత్తా, ఏప్రిల్ 13— అనాదికాలం నుంచి ఉభయదేశాల స్నేహ బాంధవ్యాన్ని పెంపొందించడానికి, ఒకరి భాషలను మరొకరు అధ్యయనం చేయడం, తద్వారా ఒకరి భావాలను ఒకరు అర్థంచేసుకొనడం సాధ్యపడగలదని కలకత్తాలోని నేపాల్ కాన్సుల్ జనరల్ మేజర్ జనరల్ పి. ఎన్. లామా నిన్న ఉద్ఘాటించారు.

నేపాల్ భారత సంగభాషా ప్రచార సమితి 37వ వార్షికోత్సవం గావిస్తూ, ప్రతిభావిపరస్పర అవగాహనకు దోహదకారి కావడం చేత ఏ భాషనట్ల నేపాల్‌కు అనూయలేదని ఆయన అన్నారు.

హైడ్రోజన్ బాంబు శక్తి వినియోగం

రష్యాలో ప్రయోగాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 13— హైడ్రోజన్ బాంబు శక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడంలో సోవియెట్ శాస్త్రవేత్తలు కొంతవరకు సఫలీకృతమయినట్టు కన్పిస్తున్నది.

రష్యా, అమెరికా, మరికొన్ని దేశాల శాస్త్రవేత్తలు హైడ్రోజన్ వాయువును 500 లక్షల డిగ్రీల ఉష్ణోగ్రతలో కూడా వేడి చేస్తున్నారు. అయితే 3000 లక్షల డిగ్రీల ఉష్ణోగ్రతలో వేడిచేసిన సమయంలో సత్ఫలితాలు రావచ్చునని శాస్త్రవేత్తల అందనా

పాకిస్తాన్‌లో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన

రష్యాతో చర్చలకు ప్రతినిధివర్గం మాస్కో పయనం

రావల్పిండి, ఏప్రిల్ 13— పాకిస్తాన్ పరిశ్రమల శాఖ కార్యదర్శి నాయకత్వాన అయిదుగురు సభ్యులగల ప్రతినిధివర్గం నిన్న మాస్కోకు వెళ్ళింది.

కలాబాగ్‌వద్ద ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన పథకాన్ని గురించి వీరు రష్యన్ నిపుణులతో చర్చిస్తారు.

ఆత్మాహుతికి చెక్ మహిళ యత్నం

ప్రాగ్, ఏప్రిల్ 13— నైఋతీ మొరేవియాలోని ఇలావా వద్ద 58 ఏళ్ళ ఒక స్త్రీ ఆత్మాహుతి చేసుకొనడానికి ప్రయత్నించినట్లు చెకోస్లొవాక్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "రూదే ప్రావో" వెల్లడించింది.

అమెకు కారిస్ గాయాలు మాలంగా పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని వార్తాపత్రిక వివరించింది.

సింగపూర్—హోలెండ్‌ల మధ్య దౌత్య సంబంధాలు

హాగ్, ఏప్రిల్ 13— హోలెండ్—సింగపూర్‌ల మధ్య రాయబారుల స్థాయి దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకొనాలని నిర్ణయం జరిగింది.

సింగపూర్‌లో ఇంతవరకు హోలెండ్ తరపున వాణిజ్య ప్రతినిధి మాత్రమే వున్నారు.

రావల్పిండి, ఏప్రిల్ 13 — పాకిస్తాన్ మాజీ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ముఖ్య సలహాదారునికి పదవీ భ్రష్టత ఏర్పడింది.

పాకిస్తాన్ సమాచార శాఖలో తన కార్యకలాపాలు అల్తాఫ్‌గౌహార్ తన డిప్యూటీకి అప్పగించి నెలరోజులు సెలవుమీద వెళ్ళారు.

ఈజిప్టు-ఇజ్రాయెల్ దళాల కాల్పులు

పెక్కుమంది టెల్‌అవీవ్ సైనికాధికారులు క్షతగాత్రులయినట్టు కయిరో పత్రిక వెల్లడి

కయిరో, ఏప్రిల్ 13—

సూయెజ్ కాల్వవద్ద నిన్న జరిగిన శతఘ్ని కాల్పులలో పెక్కుమంది ఇజ్రాయెల్ సైనిక ఉన్నతాధికారులు గాయపడినట్టు "అల్‌అహ్రామ్" వెల్లడించింది.

15 నిమిషాలసేపు సాగిన ఈజిప్టు-ఇజ్రాయెల్ దళాలమధ్య సూయెజ్ కాల్వవద్ద శతఘ్ని కాల్పులు జరిగాయి

పోరాటం ప్రజ్వరిల్లినప్పుడు ఇజ్రాయెల్ అధికారులు ఒక సమావేశంలో వున్నారని, ఆ సమావేశం స్థలంపై ఈజిప్టు శతఘ్ని కాల్పులు జరిగినవని ఆ పత్రిక పేర్కొన్నది.

ఈ వార్తను అధికారులు వెల్లడించడంలేదు కనీసం ధృవీకరించారని కూడా ఆ పత్రికఆరోపించింది.

ఇజ్రాయెల్ దళాలు ఇస్మాలియావద్ద ముందుగా కాల్పులు ప్రారంభించినట్టు కయిరో ఆరోపించింది. ఈజిప్టు దళాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ పోరాటంలో టాంకులు కూడా పాల్గొన్నాయి.

ఈజిప్ట్ దళాల బలం

ఈజిప్టు సైనిక దళాలు ఈ సంవత్సరంలో సూయెజ్ కాల్వను దాటి దాడి చేయనున్నవని ఇజ్రాయెల్ మాజీ సైనిక గూఢచారి అధికారి మేజర్ జనరల్ హాయిమ్ హెరోజ్ ఇజ్రాయెల్ రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు.

ఇలాంటి పై రాకెట్ దాడి పాలస్తీనా గెరిల్లాలు జోర్డాన్‌లో మహాసభలు అనంతరం ప్రకటిస్తారు.

రాజా హుస్సేన్‌కు పూర్తి అధికారం వున్నట్లు కన్పించడం లేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులకు బాధ్యతల కేటాయింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులకు ముగ్గురికి బాధ్యతలను కేటాయించారు.

ఇటీవల ప్రధాన కార్యదర్శిగా నియమితులయిన శ్రీ ఏ. వెంకటసుబ్బయ్య పరిపాలన, ప్రచురణ బాధ్యతల నిర్వహిస్తారు.

శ్రీ సాదిక్ అలీ పార్లమెంటరీ వ్యవహారాల అధికారి మేజర్ జనరల్ హనుమంతరావు నిర్వహిస్తారు.

డాక్టర్ ఎస్. డి. శర్మ అధ్యక్షత వహిస్తారు.

ఇలాంటి పై రాకెట్ దాడి పాలస్తీనా గెరిల్లాలు జోర్డాన్‌లో మహాసభలు అనంతరం ప్రకటిస్తారు.

పూర్తి వివరాలు హైదరాబాద్ కాంగ్రెస్ కమాండోస్ జరపడం దృష్ట్యా జోర్డాన్‌లో మహాసభలు అనంతరం ప్రకటిస్తారు.

ఈమని గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

తెనాలి తాలూకా, ఈమని గ్రామ పంచాయతీకి కావలసిన యీ దిగువ వివరించినవి సప్లయిచేయుటకుగాను దిగువ పంతకము చేసినవారిచే గాని. వారిచల్ల అనుమతి పొందినవారిచే గాని ది. 22—4—1969వ తేదీ సాయంత్రం 3 గంటలవరకు సీలువేయబడిన టెండరు దరఖాస్తులు కొనవలెను. అదేరోజు సాయంత్రం 3.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. కావలసిన వస్తువుల వివరములు, టెండరు షరతులు ఆఫీసు పనివేళలో తెలుసుకొనవచ్చును.

వరుస నెంబరు	వివరము	టెండరు దరఖాస్తు
1	2	3
(1)	1969—70 సంవత్సరం పంచాయతీ పంపులకు కావలసిన విడిభాగములు సప్లయిచేయుట	రు. 50/—
(2)	40 volts స్కూటర్ బైపు బల్బులు సప్లయిచేయుట	రు. 60/—
(3)	1969—70 సంవత్సరం పంచాయతీ రస్తా బండికి దున్నపోతు లేక ఎద్దును సప్లయిచేయుట	రు. 25/—

(సం) నిమ్మగడ్డ అప్పారావు,
కార్యనిర్వహణాధికారి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు (హెచ్) ఎ. పి. ఎస్.
ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాదు

నెం. EEH-2/433-1/68-CED

టెండరునోటీసు నెం. 12

ఈ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు 28—4—69 మధ్యాహ్నం 2—30 గంటల వరకు పి. డబ్ల్యు. డి; హైవేస్, రైల్వేస్, మునిసిపాలిటీలు. ఆర్. టి. సి.లో రిజిస్టరయిన కాంట్రాక్టర్లనుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హైదరాబాదు) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాదు వారిచే కోరబడుతున్నవి. అదే రోజు సాయంత్రం మూడు గంటలకు టెండర్లు తెరువబడును. 10—4—69 తేదీ నుంచి పనిచేసే రోజులలో పైన పేర్కొన్న కార్యాలయం నుంచి టెండరు షెడ్యూళ్ళను కొనుక్కొన వచ్చును. ప్లానులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హెచ్) కార్యాలయంలో లభించును.

వ. నెం.	పని పేరు	ఎర్నెస్టు మనీ డిపాజిట్లు	పూర్తియయ్యే దానికి కాల పరిమితి	టెండరు షెడ్యూలు ఖరీదు	కంట్రాక్టు స్వభావం
1.	విజయవాడలో బస్సు స్టేషను నిర్మాణం	600/—	3 నెలలు	5.20	K2
2.	విజయవాడ బస్సుస్టేషనులో ప్రహరీ గోడ నిర్మాణం	300/—	2 నెలలు	5.20	K2
3	హైదరాబాదులో వి ముషీరాబాదులో టైరీ రీచేడింగ్, వల్కనైజింగ్ షాపులో బాడ్లలకు థెర్మాకోల్ సీలింగ్‌ను ఏర్పాటు చేయడం	450/—	2 నెలలు	5.20	K2
4.	హైదరాబాదులో ఎ ముషీరాబాదులో ఆర్. టి. సి. కాలనీ వద్ద నాలుగు షెడ్ల నిర్మాణం	390/—	2 నెలలు	5.20	K2
5.	కాచిగూడవద్ద ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. క్వార్టర్స్‌కు విద్యుదీకరణ చేయడం	800/—	4 నెలలు	5.20	K2
6.	కాచిగూడాలో ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. క్వార్టర్స్‌కి నీటి సరఫరా ఏర్పాటు చేయడం	600/—	3 నెలలు	5.20	K2
7.	సిద్దిపేట డిపోకు విద్యుదీకరణ చేయడం	300/—	2 నెలలు	5.20	K2

రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు కావిలసిన ఫీజు చెల్లించి రిజిస్టరు చేయించుకొని టెండరు చేయవచ్చును. ఎర్నెస్టుమనీ డిపాజిట్లును నగదుగానైనా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హెచ్) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాదు, హైదరాబాదులో చెల్లించినట్టు బ్యాంకు డ్రాఫ్టు ద్వారానైనా చెల్లించవచ్చును. మనియార్డర్లు, చెక్కులు, ఇ. ఎం. డి. క్రింద స్వీకరించబడవు. ఇ. ఎం. డి. చెల్లించనివారిచే టెండర్లు పరిశీలించబడవని గమనించవలయును. టెండరు షెడ్యూళ్ళు పోస్టులో పంపించగోరేవారు తపాలా ఖర్చ

15 వ తేదీన సమ్మెకు తెలంగాణా ఉద్యోగుల సన్నాహాలు

అయితే ప్రత్యేకరాష్ట్రం కావాలని తాము కోరడంలేదని కన్వీనర్ ప్రకటన

హైదరాబాద్‌లో పాక్షికంగా బస్సు సర్వీసు పునరుద్ధరణ

("ఆంధ్రజ్యోతి" వారిది) హైదరాబాద్, ఏప్రిల్ 13—

ముల్కీ నిబంధనలను అమలుజరపాలని కోరుతూ వచ్చే 15వ తేదీన 1.5 లక్షల మంది తెలంగాణా ప్రాంత ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయడానికి నిర్ణయం గైకొన్నారు.

తెలంగాణా వర్కింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్స్ సంయుక్త సమితి కన్వీనర్ శ్రీ సి. రామప్పగారు నేడు వివిధసంఘాలతో మాట్లాడుతూ తెలంగాణా ప్రజాసమితి వచ్చే 15 వ తేదీన పోరాటదినంగా జరపాలని నిర్ణయించడానికి ముందే తాము సమ్మె నిర్ణయం చేశామని అన్నారు.

ప్రత్యేక తెలంగాణా వివాదంతో తమకు పట్టు సంబంధంలేదని ఆయన అన్నారు.

తెలంగాణా ఉద్యోగులకు జరిగిన అన్యాయాలు తొలగింపుకు చుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఉన్నతాధికార సమితినైనా నియమించాలని, వివిధ కారణాల అధికుల కార్యాలయాలలో ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగుల నిష్పత్తిని కొనాడాలని తమ సమ్మెలో పాల్గొనాలని ఆ యూనియన్ పిలుపునిచ్చింది.

సమ్మెలో చేరాలని హైదరాబాద్ జిల్లా గ్రామ సేవకుల సంఘం కూడా నిర్ణయించింది.

ఆదిలాబాద్ జిల్లా కార్మికుల నిర్ణయం

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బొగ్గుగని కార్మికులు, సిమెంటు, విద్యుత్ శక్తి, మోటారు, హమాలీ (ఎ.ఎస్.టి.యు.సి) యూనియన్‌లు కూడా వచ్చే 15వ తేదీన సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించాయి.

ఐ. ఎన్. టి. యు. సి. కొత్తగూడెం కార్మికుల ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎ. కనకయ్యలును విన్న ఆరెస్టుచేశారు.

శ్రీమతి వి. మంకమ్మ ఖండన

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం సమర్థిస్తున్నట్లు తనపై వచ్చిన వార్తలను ఖండించి సంతకం చేయించారని కాంగ్రెసు నాయకురాలు శ్రీమతి మంకమ్మ నేడు ప్రకటించారు.

వందలాది ప్రజలు తనఇంటికి వచ్చేశారని, తాను తన కుమార్తెతో వుంటున్న దని. ఇంటికి మగవారు లేరని, వత్తిడికి బెదరింపులకు లొంగలేకపోయినట్లు నేడు ఆమె ప్రకటించారు.

సమైక్య ఆంధ్రప్రదేశ్‌ను తాను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

బస్సు సర్వీసులు

నేడు హైదరాబాద్‌లో కొన్ని బస్సులను నడిపారు.

అయితే జిల్లాలో సర్వీసులను రద్దు చేశారు. హైదరాబాద్‌లో నేటి మధ్యాహ్నం వరకు బస్సు సర్వీస్ నడిపారు. తిరిగి సాయంత్రం కొన్ని గంటలనేవు డిపారు, మాత్రం దగ్ధమైనట్టు చెప్పారు.

కాసీపూర్ ఫ్యాక్టరీలో ప్రశాంత పరిస్థితి

తాంబైశాతం కార్మికులు తిరిగి హాజరు

కాసీపూర్, ఏప్రిల్ 13— కాసీపూర్ అయుధ కర్మాగారం విన్న ఉపయం పిస్టల్ తొంబైశాతం కార్మికుల హాజరుతో మామూలుగా పని చేయడం ప్రారంభించిందని ఆయుధ కర్మాగారం డైరెక్టర్ జనరల్ కార్యాలయం అధికారి ఒకరు తెలియజేశారు.

నిన్న మధ్యాహ్నం వరకు ఆ ప్రాంతంలో ఎట్టి సంఘటనలు జరుగలేదని పోలీసులు తెలియజేశారు.

మంగళవారంనాడు ఫ్యాక్టరీ ఆవరణలో కాల్పులు జరిగినందువలన మూడు రోజులు పాటు ఫ్యాక్టరీ మూతపడగా తిరిగి నిన్న ప్రారంభమైంది.

ఇది ఇలావుండగా ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ జి. నరసింహన్ బాధ్యతలను శ్రీ కె. నారాయణన్‌కు అప్పగించి సెంపు పెట్టి నగరం వదలి వెళ్ళారు.

హైదరాబాద్, ఏప్రిల్ 12— సరంగల్ నగర ప్రభుత్వ జీవులను దగ్ధం చేయడానికి నేటి ఉదయం ప్రయత్నం జరిగింది.

జిల్లా కలెక్టర్ టెలిఫోన్‌లో యు.ఎన్.ఐ విలేకరితో మాట్లాడుతూ జీపులు బాల్చిలిచ్చ మాత్రం దగ్ధమైనట్టు చెప్పారు.

నిత్యావసర వస్తువుల చట్టానికి సవరణ

తొలి నేరానికి కనీసపు జైలుశిక్ష విధించాలని నిఘాశాఖ సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 13—

అత్యవసర సరకుల చట్టాన్ని రాష్ట్రంలో మరింత పటిష్ఠవంతంగా అమలుజరపే నిమిత్తం, ప్రజల మంగా నేరం చేసినవారికి కనీస శిక్షగా జైలు శిక్షను విధిస్తూ ఈ చట్టాన్ని సవరించాలని ఆంధ్రప్రదేశ్ నిఘా శాఖ ప్రతిపాదించింది.

పౌర సరఫరాల విభాగానికి చెందిన నిఘా శాఖ సూపరింటెండెంట్ శ్రీ జి. గురునాథరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టిలో వుందని, వాస్తవంగా, ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సదస్సులో దీనిని ప్రస్తావించడం జరిగిందని వివిధ రాష్ట్రాలలో కలిగే ఫలితాల ప్రాతిపదికపై ఈ విషయాన్ని పరిశీలించాలని నిర్ణయించారని తెలియచేశారు.

ప్రస్తుతం అమలులోవున్న చట్టంవల్ల, రెండవసారి చేసిన నేరానికి మాత్రమే కనీస శిక్షకింద ఒకనెలపాటు నిర్బంధంలో వుంచుతారు.

మొదటి నేరానికి కూడా జైలు నిర్బంధం, జరిమానా శిక్ష విధించాలని ఈ చట్టం నిర్ణయించినప్పటికీ, కారణాలను రికార్డు చేసిన తదుపరి, మేజిస్ట్రేట్ విచక్షణాధికారంవల్ల జరిమానా మాత్రమే విధించడానికి అవకాశం కలదు. తత్ఫలితంగా, జరిమానాలద్వారా మాత్రమే దోషి తక్కువ శిక్షను అనుభవిస్తున్నట్టు అవకాశాత్మకంగా ఋజువైంది.

ఉదాహరణకు, గత మార్చి నెలలో 64 మంది వ్యక్తులపై వివిధ నేరాలవల్ల జరిమానా మాత్రమే విధించడం జరిగినట్టు, పైగా వీరందరిపై మొత్తంగా 62 వందల రూపాయలు మాత్రమే విధించినట్టు వెల్లడైంది.

తమిళనాడులో రేడియో వ్యాపార ప్రసారాలు

మద్రాసు కేంద్రం నుంచి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 — తమిళనాడులో ఆలిండియా రేడియో వ్యాపార ప్రసారాలు ప్రారంభమైనాయి. కేంద్ర సమాచార శాఖ స్టేట్‌మంత్రి ఐ. కె. గుజ్రాల్ ప్రారంభోపన్యాసంచేస్తూ ఆ ప్రాంతంలో ఈ వ్యాపార ప్రసారాలు సత్ఫలితాలు సాధించగలవన్న ఆశాభావాన్ని ప్రకటించారు.

అయన తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

"తమిళనాడులో వ్యాపార వాణిజ్యాలకు మద్రాసు ప్రధాన కేంద్రం. అందువలననే దక్షిణాదిలో ఈరేడియో సర్వీసును మద్రాసు నెలకొల్పడం సముచితం. దీనితోబాటు సర్వీసుమ ప్రాచీన చారిత్రాత్మక నగరమైన తిరుచ్చినుంచి కూడా ప్రారంభించబోవడం చాలా హర్షదాయకం.

"ఏక భాషా ప్రదేశమైన ఈ ప్రాంతం రేడియో వ్యాపార ప్రకటనలను విజయవంతం చేయడానికి అమోఘమైన అవకాశాలున్నాయి.

పరిశ్రమను ప్రోత్సహించడానికి, దక్షత ప్రణాళిక వనరులను త్వరితంగా సేకరించడానికి ఆలిండియా రేడియో వ్యాపార ప్రకటనలు తోడ్పడగలవని శ్రీ గుజ్రాల్ అన్నారు.

ఈ వ్యాపార ప్రసారాలను మరింత ఆకర్షణీయం చేయడానికి పనోపాయాలను తెలియజేయవలసిందిని కేంద్ర మంత్రి శ్రోతలను కోరారు.

అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటుచేయాలి

శ్రీ సి. వి. కె. రావు అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 12— తెలంగాణా సమస్యపై ప్రధాని విన్న లోకసభలో చేసిన ప్రకటనను, ఆంధ్రప్రదేశ్‌లో తగు రాజకీయ ఏర్పాట్లను గురించి చేసిన ప్రకటనలో గల లిక్కులను గురించి చర్చించడానికి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు నేడు కోరారు.

ప్రత్యేక తెలంగాణా వాదన తెలుగు ప్రజల వైక్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి పన్నినదని, ఇది దేశమంతా విస్తరిస్తే దేశ సమైక్యానికి, భద్రతకు ముప్పువాటిల్లగలదని అయన హెచ్చరించారు.

పరంగల్లు మునిసిపాలిటీ రిస్క్విజిషన్ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 13— ప్రత్యేక తెలంగాణాను కోరే తీర్మానాన్ని వర్తింపజేయడానికి వరంగల్లు మునిసిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఏప్రిల్ 16వ తేదీన రైర్విజన్ శ్రీ పి. ఉమారెడ్డి ఏర్పాటుచేశారు.

ఎనిమిదిమంది కౌన్సిలర్లు ఇటీవల సమావేశాన్ని కోరుతూ కలెక్టరేట్ దాటిన తర్వాత రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపారు.

ఢిల్లీలో రామచంద్రారెడ్డి, చౌకారావులతో ముఖ్యమంత్రి చర్చలు

ప్రధాని ప్రకటించిన నిర్ణయాల అమలులో సహకరించవలసిందిగా అభ్యర్థన

ఢిల్లీ సభకు హాజరుకాని తెలంగాణా నాయకుల సహకారాన్ని కూడా కోరగలరట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలంగాణా నాయకులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ చొక్కారావులతో రెండు గంటలపాటు చర్చలు జరిపారు. తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రధాని నిన్న ప్రకటించిన నిర్ణయాల అమలులో అయన వారి సహకారాన్ని కోరినట్టు యు. ఎన్. ఐ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

ఢిల్లీ సమావేశానికి ఆహ్వానించబడని తెలంగాణా కాంగ్రెసు నాయకుల సహకారాన్ని కూడా పొందడానికి ముఖ్యమంత్రి యత్నించవచ్చు.

అయితే ఈ నాయకులు శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ చొక్కారావు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుచేయాలన్న వాదనను బలపరచ నవ్వటే, ప్రభుత్వాన్ని సమర్థించడానికి వారు ఆసక్తి ప్రదర్శించలేదని తెలుస్తున్నది.

ఉన్నతస్థాయి చర్చలలో పాల్గొన్న శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ చొక్కారావులు ఆ పక్ష నిర్ణయాల పట్ల తమ అసంతృప్తిని వ్యక్తంచేస్తూ విన్న ఒక ప్రకటన చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఈ నాయకులకు సన్నిహితులైన అడుగుర తెలంగాణా కాంగ్రెసు ఎం. పి. లు ఉన్నత స్థాయి సమావేశం నిర్ణయాలను విమర్శిస్తూ నేడొక సంయుక్త ప్రకటన చేశారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఏమి చర్యలు గైకొనాలో ముందుగు నిర్ణయించుకొన గలమని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణా నాయకులు, ఎం.పి.లు, ఈ క్రింది పేర్కొన్న రెండు అంశాలపైన తమ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

1. ప్రాంతీయ సంఘానికి కనీసం ప్లానింగ్, డెవలప్‌మెంట్, బడ్జెటింగ్, సర్వీసుల విషయంలోనైనా చట్టరిత్యా అధికారమివ్వడానికి చర్యలు గైకొనక పోవడం.

2. తెలంగాణా సమస్యపై భిన్నాభిప్రాయాలుగల శ్రీ అచ్యుత రెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీలను ఢిల్లీ చర్చలకు ఆహ్వానించక పోవడం, ఈ నాయకులతో చర్చలు జరపడానికి వీలుగా శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటనను సోమవారం వరకు వాయిదా వేయక పోవడాన్ని కూడా వారు విమర్శిస్తున్నారు.

నిజాం ఇందువల్లనే న్యూఢిల్లీ సమావేశానికి ఆహ్వానించబడని ఇతర తెలంగాణా నాయకుల సహకారాన్ని పొందాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారని అనుకుంటున్నారు.

ఇక్కడవున్న తెలంగాణా నాయకులు ఢిల్లీ విడ్డియాడట్లు తమ అసంతృప్తి తెలియజేసినప్పటికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విన్న ప్రకటించిన తర్వాతవల్ల రాష్ట్రంలో అలజడి సమసిపోవచ్చునని ముఖ్యమంత్రి గట్టి విశ్వాసంతో వున్నట్లు కానవస్తున్నది.

ప్రధాని ప్రకటించిన తర్వాతనుపూర్తిగా అమలు పరచడంలో తమ పూర్తి సహకారాన్ని అందజేయగలమని ముఖ్యమంత్రికి కేంద్ర నాయకత్వం హామీ విచ్చినట్టు తెలుస్తున్నది

ఉపముఖ్యమంత్రి నియామకం

ఉపముఖ్యమంత్రిని నియమించడంతో

పరిశోధనాగారాలు చేస్తున్న కృషి

శాస్త్రజ్ఞులతో కేంద్ర విద్యా మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— ఆలిండియా ప్రాంతీయ పరిశోధనాగారాలు ఇంతవరకు చేసిన పరిశోధనలు ఎంతవరకు ప్రయోజనకరమో పరిశీలించడానికి అయా పరిశోధనాగారాల శాస్త్రజ్ఞులతో కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు సమావేశం ప్రారంభించారు

డాక్టర్ రావు విద్యా మంత్రిగా పదవిని స్వీకరించినప్పటినుంచి ప్రారంభించిన ఈ సమావేశాలు ఇంకా రెండు మూడు నెలల వరకు కొనసాగగలవని తెలుస్తున్నది.

భారతీయ వ్యవసాయ పరిశోధనాసంస్థల వ్యవహారాలను పరిశీలించే విధిత్రం విధుంచిన దర్యాప్తు సంఘం కలాపాలను తాను జరుపుతున్న పరిశీలనలు అంతరాయం కాకూడదని మంత్రి విలేకరులతో అన్నారు.

బెంగాల్‌గల దాదాపు 30 పరిశోధనాగారాలు యూనివర్సిటీలు జరిపే ప్రాథమిక పరిశోధనలతో సమాంతరంగా సంబంధాలు చేసుకుంటున్నాయో తెలుసుకొనడమే తన లక్ష్యమని అయన వివరించారు.

కాసీపూర్ ఫ్యాక్టరీ కాల్పులపై న్యాయ విచారణ సంఘం

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం సహకరించబోదట

కలకత్తా, ఏప్రిల్ 12— కాసీపూర్ అయుధ కర్మాగారంలో కాల్పులు జరిగిన సంఘటన దర్యాప్తుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య సంఘంతో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సహకరించబోదని ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు నేడు స్పష్టం చేశారు.

తమను సంప్రదించకుండా కేంద్రం ఈసంఘాన్ని నియమించినదని, అయన పత్రికల వారితో చెప్పారు. అందువల్ల ఆ సంఘంతో రాష్ట్ర ప్రభుత్వం సహకరించే సమస్య లేదని అయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంఘాన్ని నియమించినంత మాత్రాన కాసీపూర్ అయుధ కర్మాగారం ఉద్యోగులపై పోలీసు కేసులను ఉపసంహరించుకొనబోమని అయన అన్నారు. కోర్టులలో ఈ కేసులపై విచారణ జరగగలదని అయన అన్నారు.

న్యాయస్థానాలు విచారణ ప్రారంభించిన కేసుల విషయంలో దర్యాప్తు సంఘం దర్యాప్తు జరపవచ్చునో లేదోనని తెలియదని అయన అన్నారు.

ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం న్యాయశాస్త్ర నిపుణుల అభిప్రాయాన్ని తెలుసుకొనగలదని శ్రీ జ్యోతిబసు వివరించారు.

పదవులేదీ చెగల్‌బంట్ సందర్భంలో కేంద్ర సంస్థల పనికి అంతరాయం కలగకుండా తగు చర్యలు గైకొనబోవడం ద్వారా పశ్చిమబెంగాల్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించినదని శ్రీ పి. వి. రావన్ చేసిన ప్రకటనను అయన ఖండించారు.

బెంగాల్ బంద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాకౌట్ అని శ్రీ కాశీముఖర్జీ వ్యాఖ్య

కలకత్తా, ఏప్రిల్ 12— బెంగాల్ బంద్ పక్ష సంఘటన ప్రభుత్వం ప్రకటించిన లాకౌట్ అని బి. ఎన్. టి. యు. సి బెంగాల్ శాఖ అధ్యక్షుడు శ్రీ కాశీ ముఖర్జీ అభివర్ణించారు.

సమ్మెలో ప్రభుత్వం పాల్గొనగా, దానికి విలువే లేకుండా పోయింది అని శ్రీ ముఖర్జీ అన్నారు.

కాసీపూర్ అయుధ కర్మాగారం కార్మికులపై ఢిల్లీ భద్రతా దళాలు కాల్పులు జరిపి ముగ్గురి మరణానికి కారకులు కావడంతో ఫ్యాక్టరీ కార్మికుల ప్రాథమిక హక్కులను మేనేజ్‌మెంటు ఉల్లంఘించినట్టు అయిందని కూడా ఈ కార్మిక నాయకుడు అన్నారు.

అయితే ఈ సంఘటనను కేంద్ర ప్రభుత్వమే దాడికి ఉపయోగించుకోవచ్చని కూడా అయన వివరించారు.

తూర్పు పాకిస్తాన్ ఉత్తర ప్రాంతానికి టాంకుల తరలింపు

కరాచీ, ఏప్రిల్ 12— తూర్పు పాకిస్తాన్‌లోని ఉత్తర ప్రాంతంలోకి పాకిస్తాన్ సైనిక బలాలు చైనాలో తయారైన టాంకులను కేంద్రీకరించినట్టు నేడిక్కడ విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది.

రంగపూర్ ప్రాంతంలో టాంకుల కేంద్రీకరణ జరిగింది.

గత నెలలో ప్రభుత్వాన్ని సైన్యం స్వాధీనం చేసుకొనడానికి ముందు ప్రభుత్వ వ్యతిరేకంగా దౌర్జన్య చర్యలకు దిగిన ప్రజలను భయపెట్టడానికి టాంకులను తీసుకొని వచ్చినట్టు తెలుస్తున్నది.

బర్మను పాకిస్తాన్ నుంచి తూర్పు పాకిస్తాన్‌కు పెద్దఎత్తున సేనలను, ఆయుధాలను తరలిస్తున్నట్టు వచ్చిన వార్తలు ఈ టాంకుల రాకతో ధ్రువపడినవి.

ఇండియా పై భద్రతా సంఘానికి పాకిస్తాన్ ఫిర్యాదు

న్యూయార్క్, ఏప్రిల్ 12— జమ్ము కాశ్మీరులో అమలు చేయడానికి సంకల్పించిన ఇండియా చర్యకు, రాష్ట్రంలో ప్రస్తుతం ఆక్రమించుకున్న ప్రదేశాలకు ఆ భూములపై స్వంత హక్కులను ఇవ్వ జమ్ము కాశ్మీర్ ప్రభుత్వ పత్రకాలికి వ్యతిరేకంగా పాకిస్తాన్ భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసింది.

పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి మహమ్మద్ యూనస్ ఈ రెండు అంశాలను గురించి భద్రతా సంఘం అధ్యక్షుడికి పంపిన ఒక లేఖలో ఫిర్యాదు చేశారు. దానిని పంపిపెట్టాలని అయన అడిగారు. అయితే చర్య గైకోనాలని సూచించలేదు.

చెక్‌కు అధనంగా రష్యన్ సేనలు

ప్రాగ్, ఏప్రిల్ 12— చెకోస్లొవాకియాకు ఈ నెలలో అదనంగా సోవియట్ సేనలు, సాంకేతిక పరికరాలు రానున్నట్టు ప్రాగ్ రేడియో నేడు ప్రకటించింది.

అదనపు బలాలు రైళ్ళలో రాగలవని ఆ ప్రకటనలో వివరించాడు.

జోర్డాన్ లోయలో సంఘర్షణ

ఎనిమిది మంది ఇజ్రాయెల్ సైనికుల మృతి

అమ్మాన్, ఏప్రిల్ 12— ఉత్తర జోర్డాన్ లోయలో నేడు ఇజ్రాయెల్, జోర్డాన్ సేనల మధ్య కాల్పులు జరిగినట్టు, ఈ సంఘర్షణలో ఎనిమిది మంది మరణించినట్టు సైనిక ప్రతినిధి ప్రకటించారు.

జోర్డాన్‌కు ఎట్టి నష్టాలు సంభవించలేదని అయన చెప్పాడు.

భారత కాలమాన ప్రకారం నేటి ఉదయం 9—15 గంటలకు అరిమల్ షియా ప్రాంతంలో జోర్డాన్ సేనలపై ఇజ్రాయెల్ మరతుపాటులతో టాంకులతోను కాల్పులు జరిపినట్టు జోర్డాన్ సైనిక ప్రతినిధి తెలియజేశారు.

జోర్డాన్ సైనికులు ఎదురు కాల్పులు జరిపారని, ఈ కాల్పులు నేటి మధ్యాహ్నం 12—15 గంటలవరకు జరిగినవని అయన చెప్పారు.

బనస్కాంత ఉపఎన్నిక

శ్రీ ఎస్. కె. పాటిల్‌తో ఇద్దరు ప్రత్యర్థుల పోటీ

అహమ్మదాబాద్, ఏప్రిల్ 12— బనస్కాంత నియోజక వర్గంనుంచి మే 2న్నవ తేదీన జరగనున్న లోకసభ ఉప ఎన్నికలో మాజీ రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు, మరి ఇద్దరికి మధ్య పోటీ జరగనున్నది.

అయన ఇద్దరు ప్రత్యర్థులలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ మణిభాయి అమర్చే ఒకరు. రాయన క్రిందటి జనరల్ ఎన్నికలలో ఈ స్థానాన్ని గెలుచుకున్నారు. కాని ఈయన ఎన్నికను సవ్రపంకొట్టరద్దుచేసింది.

రెండవ ప్రత్యర్థి శ్రీ హయర్‌సీ. ఘజీ సయిన వామపక్షాల సహకారంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

కొన్నుండుగురు అభ్యర్థులు తమ నామినేషన్ లను ఉపసంహరించుకొన్నారు. మరొక ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను పరిశీలనలో లోపిసేశారు.

సినో-సోవియెట్ సరిహద్దుకు వార్సా సంధి రాజ్యాల సైన్యాలు

బాన్, ఏప్రిల్ 13—

సినో—సోవియెట్ సరిహద్దులో లాంఛనప్రాయంగా వార్సాసంధి రాజ్యాల సైన్యాలను మోహరిస్తున్నట్టు పశ్చిమ జర్మనీ పత్రిక "ఫ్రాంక్ ఫర్టర్ అల్గెమెనెజిటుంగ్" వెల్లడించింది.

వియన్నాలో విశ్వసనీయ వర్గాలద్వారా వార్త అందినట్టు ఆ పత్రిక వెల్లడించింది తూర్పుజర్మనీ, పోలెండ్, హంగరీ, బల్గేరియాల నుంచి ఈ బలాలను సైబీరియా సరిహద్దుకు స్థానాంతరించినట్టు ఆ పత్రిక వెల్లడించింది.

అంతేకాక మధ్య యూరప్‌లో పెద్దఎత్తున రవాణా సైనికదళాల సంచలనం కావచ్చున్న

"ప్రధాని ప్రతిపాదనలు పరిస్థితిని ఇంకా విషమింప చేస్తాయి"

హైదరాబాద్ జెయిళ్ళలోని కాంగ్రెస్ వాదుల ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 12— హైదరాబాద్ జైళ్ళలో వున్న కాంగ్రెస్ వాదులు, ఇతరులుకూడా ప్రధాని ప్రతిపాదనలు ప్రజలను రెచ్చగొట్టడానికి మాత్రమే ఉపయోగ పడతాయని, పరిస్థితి మరింత అధ్వాన్నం చేస్తాయని అన్నట్టు కానున సభలోని ప్రతిపక్ష నాయకులు శ్రీ జి. లక్ష్మన్న ద్వారా తెలుస్తున్నది.

ధిల్లీ చర్చలలో తమకు ప్రాతినిధ్యం వహించడానికి ప్రజాసమితి ఎవరినీ పంపలేదని జైళ్ళలోని తెలంగాణా నాయకులు అన్నట్టు తెలుస్తున్నది.

ప్రత్యేక తెలంగాణా తప్ప తమకు ఏదీ సంతృప్తి నివ్వజాలదని వారు అన్నారు.

స్వతంత్రపార్టీ అభిప్రాయం

ప్రధాని ప్రతిపాదనలపై స్వతంత్రపార్టీ తరఫున అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ ప్రధాని ప్రకటన సమస్యను తిరిగి మొదటికి తెచ్చింది. ఎనిమిది కమిటీలు తెలంగాణా సమస్యను మొదటినుంచి పరిశీలించడానికి ఏర్పడ్డ ఎనిమిది పరిశోధన శాఖల వంటివని శ్రీ లక్ష్మన్న వ్యాఖ్యానించారు.

రాజ్యాంగం క్రింద ఇచ్చిన ప్రాథమిక హక్కులను సవరించడానికి పార్లమెంటుకు అధికారం లేనప్పుడు, ముల్కీ నిబంధనలు సరైనవి కావని సుప్రీంకోర్టు కొట్టివేసిన తదుపరి సమస్యకు రాజ్యాంగ పరిష్కారం సాధిస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడానికి చేసున్న పురోక ప్రయత్నం మాత్రమేనని శ్రీ లక్ష్మన్న అన్నారు.

జనసంఘ్

శాంతి భద్రతల పర్యవేక్షణలో విఫలం చెందిన ముఖ్యమంత్రిని తొలగించే విషయంలో ప్రధాని ప్రకటన "మిక్కిలి విడ్డూరమైనదిగా" వున్నట్టు జనసంఘ్ కార్యదర్శి, సంఘం పేర్కొన్నది.

అధ్యక్షుడు మిటల్ వల్ల ప్రయోజనం వుండదని సంఘం వివరించింది.

ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పటికి ప్రధాని భద్రత వహించవలసి వుంటుందని కార్యాచరణ సంఘం హెచ్చరించింది.

కాంగ్రెసుకు వృద్ధతరం నేతృత్వం

బెంగాల్ తిరుగుబాటు కాంగ్రెసు నాయకుని విమర్శ

కలకత్తా, ఏప్రిల్ 13— కాంగ్రెసు పార్టీలో కొనసాగుతున్న 'వృద్ధతరం నేతృత్వాన్ని' ఎత్తివేయాలని పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ విప్లవ వర్గం సమావేశంలో పలువురు వక్తలు అతితీవ్రంగా విమర్శించారు.

"ఈ పెద్దన్నయ్యలపార్టీ"లోని కొలుపాన్ని కడిగివేయవలసిందని కూడా విప్లవవాద కాంగ్రెసువర్గం తన పార్టీ కార్యకర్తలను కోరింది.

సమాజ పార్టీ నాయకుడు శ్రీ బసు భూషణ్‌ఘోష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వంగల వార్సీ స్వరూపం వేడు పూర్తిగా పక్షికరించబడిందని, ఇప్పుడు సంస్థను చూస్తే, పరకుల అత్రపు విల్వాదులు దొంగ వ్యాపారస్థులచే దువబడుతున్నదని దుయ్యబట్టారు.

ఈ కాంగ్రెసు వృద్ధులు తమ విరక్షతను పొరలదకుండా విరూపించుకొన్నారని శ్రీ ఘోష్ పేర్కొన్నారు.

పాయిన కాంగ్రెస్ స్వరూపాన్ని తిరిగి ఏర్పరచడానికి ఉద్యమం ప్రారంభించవలసిందని యువ కార్యకర్తలను అయన కోరారు.

తమ పార్టీ కడచిన మధ్యంతరం ఎన్నికలలో సంతృప్తి కరం ఓట్లు సంపాదించిందని ఇంకా పునరుజ్జీవించే అవకాశాలున్నాయని శ్రీ ఘోష్ ఆశాభావం వెలిబుచ్చారు.

కడచిన ఇరవై సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ఓడ్లాడు, జైనీల అదాయం దాగా పెరిగిందని, తలసరి అదాయంమాత్రం అధికమన్నుం భారంలను దాదాపు పెరగనవలేదని అయన విమర్శించారు.

దీనికి అంతటికి కారణం వాయకత్వం పరిణయనని కాకపోవడం' సిద్ధాంత రాహిత్యం, విస్తృత కార్యక్రమాలు లేకపోవడమేనని అయన విమర్శించారు.

కాశ్మీర్ కాంగ్రెస్ నాయకులతో హోం మంత్రి శ్రీచవాన్ చర్చలు

శ్రీనగర్, ఏప్రిల్ 13— కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ విన్న ఇక్కడ పర్యటించిన ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్‌తోను, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ సద్భావ్ మీర్‌ఖాసింతోను చర్చలు జరిపారు.

విభేదాలు పొడచూపిన ఈ ఉభయ నాయకుల మధ్య సామరస్యం నెలకొల్పడానికి శ్రీ చవాన్ ఈ చర్చలు జరిపారు.

నిన్న ఉదయం శ్రీ జి. ఎం. సాదిక్ హోం మంత్రితో రెండు గంటలు చర్చలు జరపగా, సద్భావ్ మీర్‌ఖాసిం సాయంత్రం గంటన్నరసేపు చవాన్‌తో సంప్రదించారు.

అనంతరం వారుయిరు ఇదివరకు కలసి హోం మంత్రితో చర్చించారు.

శ్రీ చవాన్ తదుపరి ధిల్లీ వెళ్ళారు.

మద్య నిషేధం వల్ల నైతిక పరిణామాలు

అఖిల భారత కార్యకర్తల సభకు సందేశమిస్తూ రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ వివరణ

ఆరక్‌హూ, ఏప్రిల్ 12—

మద్యనిషేధం అమలును వాయిదా వేయాలనే వారు తాత్కాలికమైన ఆర్థిక లాభాలనేకాక మద్యనిషేధంవల్ల రాగల నైతిక పరిణామాలను గురించి కూడా ఆలోచించాలని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ అన్నారు

అఖిలభారత మద్య నిషేధ కార్యకర్తల అయిదవ మహాసభకు ఒక సందేశమిస్తూ దురదృష్టవశాత్తు గాంధీజీ బోధనలను పెక్కుమంది మరచిపోతున్నారని, అట్టి వారే మద్యనిషేధం వాయిదా వేయాలని అంటున్నారని రాష్ట్రపతి పేర్కొన్నారు.

మద్యపానం శరీర ఆరోగ్యానికి మంచిది కాకపోవడం అలావుంచి ఇండియావంటి పేద దేశంలో అంతటి ఖరీదైన వ్యసనం పుండరాదు అని అయన అన్నారు. అందువల్లనే గాంధీజీ దానికి అంత ప్రాముఖ్యమిచ్చారని, అందువలనే దానికి రాజ్యాంగం మార్గాలలో స్థానం లభించిందని అయన చెప్పారు.

గాంధీజీ పేదను చెడగొడవానికి మనం ప్రయత్నించడం లేదు. అయితే నిజానికి అవరణలో అయన బోధలను పాటిస్తున్నామా అని అయన ప్రశ్నించారు

గాంధీజీ బోధనల నుంచి దూరమయి కొలదీ మనిషి ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని రాష్ట్రపతి అన్నారు.

గాంధీ శతజయంతి ఉత్సవ సంవత్సరమైన ఈ ఏడాది గాంధీజీ సూచించిన కార్యక్రమాలను, ముఖ్యంగా అయన అతిప్రదేశంగా భావించిన మద్య నిషేధానికి ప్రాధాన్యత ఇవ్వవలసి వుంటుందని డాక్టర్ హుస్సేన్ అన్నారు.

ప్రధాని శుభాకాంక్షలు

మహ

పెరవలి సమితి గ్రామాలలో మూడు పంటల కార్యక్రమం

1969-70 సంవత్సరంలో 400 ఎకరాలలో ప్రవేశపెట్టాలని ప్రతిపాదించినట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఏలూరు, ఏప్రిల్ 13—

పెరవలి పంచాయతీ సమితికి చెందిన జిల్లా అభివృద్ధి మండలి సమావేశం పాలంగి వద్ద మొన్న జరిగింది.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షత వహించారు. ఈ సమితిలోని సూర్యారావుపాలెం, దువ్వ, పట్లలపేట వరం గ్రామాలలో వాడుగు వందల ఎకరాల ప్రదేశానికి మూడు పంటల కార్యక్రమాన్ని 1969-70 సంవత్సరంలో ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. దువ్వ, తేలరి గ్రామాలలో క్రిమిసంహారక మందులు ఉపయోగించే కార్యక్రమాన్ని సమీక్షించారు.

రైతులకు తక్షణమే లభ్యమయ్యే విధంగా జుమలక్షి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ కంపెనీ, బాసోరలు అన్నపూర్ణా వర్క్స్ రైటింగ్ కంపెనీ క్రిమిసంహారక మందులను దువ్వలో ఏర్పాటుచేసిన సహకార సంఘం, అండవల్లి వద్దగల కొపరేటివ్ సొసైటీలను విస్తరించడం జరిగింది.

ఎం. టి. యు. 10, ఎస్. ఎల్. ఓ 13 మొదలైన జిఫ్ వంగడాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది. తేలరి గ్రామంలో ఆరు ఎకరాల విస్తీర్ణంలో రాబిసంట కొలంబో ప్రవేశపెట్టారు. 1968-69 సంవత్సరంలో అధిక రాబడిని వంగడాల వినియోగ కార్యక్రమంక్రింద "హంస", "ఎర్ర" రకాలను ఈ సమితిలోని అరవై ఎకరాలలో ప్రవేశపెట్టారు.

ఇరిగేషన్ కాలువలకు మరమ్మత్తులు, విద్యుత్ పాయింట్ల విద్యుదీకరణకై పలువురు రైతులు అభ్యర్థించారు.

కొలుకుల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. మృత్యుంజయరావు కలెక్టరు తదితరులకు స్వాగతం పలికారు.

పాలంగి సర్పంచ్ శ్రీ నెక్కంటి వెంకట్రామయ్య వందన సమర్పణం చేశారు.

పాలకొల్లు చక్కెర ఫ్యాక్టరీ రోడ్ల మరమ్మతులు : కలెక్టర్ వివరణ

ఏలూరు, ఏప్రిల్ 13 — పాలకొల్లు పంచదార ఫ్యాక్టరికి చెరకు సరఫరా చేసే రైతులు ఉపయోగించే 1.50 వంతెన ఫ్యాక్టరికిపోయే రోడ్ల మరమ్మతు, బలహీనమైనవున్న వంతెనల పునరుద్ధరణ కమిటీ చెల్లించవలసిన అందికరించిన దీపిస్తోంది. కి లక్షలు ఉద్యోగకాలవని అంతకు మిస్తున్నట్టు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ ప్రకటించారు. రోడ్డుమరమ్మత్తుపనికి మితం జిల్లా పంచాయతీ నిధి నుంచి అంతే మొత్తం సగటున మంజూరు చేయగలరని పి. వి. మొత్తాలను తమ పారదర్శక బడ్జెట్టులో తూ వరకే కేటాయించిన నిధులతో ఈ మరమ్మత్తు కార్యక్రమాన్ని హైవేస్ డిపార్టుమెంటు నిర్వహించగలదని అయన తెలిపారు.

మర్కేటు విక్రయాల తయారీకేంద్రం వద్ద ఉదుత్పత్తి మానె కనియోగానికి సంబంధించిన బ్యాలెన్సుమాత్రమే చెల్లించి, విక్రయాలను తాయిదు చేసుకొనవచ్చునని ఒకవైపు రవాణా ధర్మాలను సత్వరిగా జిల్లా పంచాయితీనుంచి రైతులకు చెల్లించగలరని ఎస్సిమ గోదావరి జిల్లా కలెక్టర్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

గోదావరి పశ్చిమ డెల్టా కాలువల మూసివేత

ఏలూరు, ఏప్రిల్ 13— గోదావరి పశ్చిమ డెల్టాలోని నర్సాపూర్ కాలువ, ఏలూరు కాలువ, జంకన్ కాలువను తొలుత ప్రకటించినట్టు ఏప్రిల్ 15 వ కాక 30 వ తేదీన మూసివేస్తారని జిల్లా కలెక్టరు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

స్థానికవ్యవసాయక సమాచార కేంద్రం, జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఆధ్యక్షతన జరిగిన సభలో, జిల్లాలో కంట్రాక్టుపై పైర్లలో క్రిమిసంహారక మందులు జల్లే కార్యక్రమాన్ని చేపట్టిన అయిదు కంపెనీలకు జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ పి.హెచ్. వి. హెచ్. రామతోగయ్య చెక్కులను సమర్పించారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రసంగిస్తూ ఈ కార్యక్రమం ఇంకా ప్రచారస్థాయిలోనే వున్నదని, వాణిజ్య స్థాయికి చేరలేదని, ఈ కంపెనీలకు అన్ని గ్రామాలలో ప్రతినిధులు లేనందున గిడ్డంగుల సౌకర్యంగల కోపరేటివ్ సొసైటీల వద్ద అన్ని రకాల ఎరువులను, క్రిమిసంహారక మందులను సరఫరా ప్రతిపాదికపై విక్రయించుతున్నారని, పైకం చెల్లించే సమయంలో డిస్కౌంట్ పొందుతున్నారని తెలియజేశారు.

రైతులు ఈకంపెనీలతో ప్రత్యక్షసంబంధాలు ఏర్పరచుకోవలసిందిగా శ్రీ రామతోగయ్య సూచించారు.

శ్రీయుతులు జి. సత్యనారాయణ, కె. వి. సీతారామరాజు, జి. వెంకట్రామయ్య వివిధ గ్రామాలనుంచి వచ్చిన తదితర రైతులు, కంపెనీల ప్రతినిధులు కంట్రాక్టు పద్ధతిపై మందులు జల్లే కార్యక్రమంలో తమ అనుభవాలు, సమస్యలను వివరించారు. ఈకార్యక్రమాన్ని జిల్లాలో దాదాపు 1285 ఎకరాలలో నిర్వహించాలని పెట్టడయింది.

తొలుత జిల్లా వ్యవసాయక సమాచార శాఖ అధికారి శ్రీ ఎస్. శ్రీరామమూర్తి అతిథులకు, పత్రికలకు స్వాగతం పలికారు.

అమెరికా గ్రామ జీవితంపై రోటరీ క్లబ్బులో ప్రసంగం

ఏలూరు, ఏప్రిల్ 13— డాక్టర్ వి. వి. గోపాలకృష్ణ అధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగిన రోటరీ క్లబ్బు సమావేశంలో, అమెరికాలో కొన్ని నెలలపాటు పనిచేసి వచ్చిన కొవ్వలి బాపన్నలు శ్రీ వి. సూర్యనారాయణమూర్తి "అమెరికాలో గ్రామజీవితం" గురించి ప్రసంగించారు.

తొలుత క్లబ్బు కార్యదర్శి శ్రీ కె. శ్రీరామచంద్రమూర్తి స్వాగతం పలికారు. శ్రీ వి. కె. రామబ్రహ్మం ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

కళాశాల భవన నిర్మాణార్థం పినీనటి చంద్రకళ నృత్య ప్రదర్శన

ఏలూరు, ఏప్రిల్ 13— స్థానిక పర్. సి. ఆర్. ఆర్. కళాశాల కరెస్పాండెంట్ శ్రీ వి. వెంకటనారాయణ కళాశాల భవన నిర్మాణ సహాయార్థం సముఖ సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సమక్షమున ప్రసిద్ధ సినీనటి కుమారి చంద్రకళ నృత్య ప్రదర్శన ఇవ్వడానికి అంగీకరించారని, విద్యాభిమానులు, కళాభిమానుల సహకారం ఈ విషయంలో అవశ్యకమని తెలియజేశారు.

రైలు బండ్ల వేళలలో మార్పు

నెల్లూరు జిల్లా రైల్వే వినియోగదారుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఏప్రిల్ 13— నెల్లూరు జిల్లా రైల్వే వినియోగదారుల సంఘం ఇటీవల ఇక్కడ శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షతన సమావేశమై సుబ్రదాసు - హైదరాబాద్ ఎక్స్ ప్రెస్ రైలు రాకపోకల వేళలలో మార్పు రావలసిన వెళ్ళే ప్రజలకు చాలా అసౌకర్యంగా వున్నదని విచారం వ్యక్తపరిచారు.

గూడూరులో రేణిగుంటకు ప్యాసింజరుకు అనుకూలంగా వుండేటట్టు మార్పు చేసి వున్నట్లయితే బాగుండేదని సంఘం అభిప్రాయపడింది. రాజధానికి వెళ్ళే ప్రజల సౌకర్యార్థం రేణిగుంట-ప్యాసింజరుకు ఒక గంట ముందుగా గూడూరు చేరేటట్టు వేళలను మార్చవలసినదిగా సూచించారు.

17 కనకా ఎక్స్ ప్రెస్ ను డీజెల్ రైలుగా మార్చాలని కూడా రైల్వే వినియోగదారుల సంఘం కోరింది.

క్రాకినాడలో విద్యార్థుల హాస్టల్ వార్షికోత్సవం

కాకినాడ, ఏప్రిల్ 13 — జాతీయ పట్టణేమ శాఖ నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థుల హాస్టల్ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జిల్లా నాగరిక పట్టణేమ అధికారి శ్రీ రామకోటయ్య అధ్యక్షతన జరిగింది.

నాగరిక పట్టణేమశాఖ డైరెక్టరు శ్రీ ఎల్. సుబ్బయ్యను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు.

శ్రీ సుబ్బయ్య ప్రసంగిస్తూ, పత్రికా వర్తన పట్టుదల పెరుగుతే కృషి-ఈ రెండూ ఏ వ్యక్తినైనా ఉన్నత స్థానానికి తీసుకుపోతాయని, తమను గురించి తాము తక్కువ అంచనా వేసుకొనవలసిన అవసరం లేదని అన్నారు.

డెల్టాలో అస్పృశ్యతను ఇంకా పాటిస్తూనే వున్నారని, అంటరానితనాన్ని నిర్మూలించి, సుందరహిత సమాజ నిర్మాణ బాధ్యతను స్వీకరించవలసినదిగా విద్యార్థులను కోరారు.

విద్యార్థుల కోర్కెలను గురించి ప్రస్తావిస్తూ, హరిజనోద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నదని, 328 హాస్టళ్ళను నిర్వహిస్తున్నదని, విద్యార్థి ఒక్కొకటికి అయిదు రూపాయలు పెంచితే ప్రభుత్వం మరి 40 లక్షల రూపాయల వ్యయం భరించవలసి వుంటుందని శ్రీ సుబ్బయ్య వివరించారు.

తొలుత హాస్టల్ కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ స్వాగతం పలికి వార్షిక నివేదికను సమర్పించారు.

హాస్టలుకు భవనం నిర్మించాలని, హాస్టలు గ్రాంటును విద్యార్థికి నెలకు 30 నుంచి 40 రూపాయల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీయుతులు ఎస్. సత్యనారాయణ, వి. నారాయణమూర్తి, ఎస్. హనుమంతరావు, డి. వసంతరావు, లక్ష్మీజీ మాట్లాడారు.

హాస్టల్ వార్డన్ శ్రీ జహూరుల్లా వందన సమర్పణం చేశారు.

మంగపేటలో కుటుంబ నియంత్రణ శిబిరం

ఏటూరునగరం, ఏప్రిల్ 13— ఏటూరునగరం బ్లాకుకు చెందిన మంగపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఇటీవల కుటుంబ నియంత్రణ శిబిరాన్ని నిర్వహించారు.

గిరిజన ప్రాంతమయినప్పటికి 30 వేసెక్టమీ ఆపరేషన్లను చేశారు. కుటుంబ నియంత్రణపై విస్తృతంగా ప్రచారం చేశారు.

ఒంగోలు కళాశాల అధ్యాపకుల సమ్మె

పాలకవర్గం కార్యదర్శి వివరణ

ఒంగోలు, ఏప్రిల్ 13— స్థానిక సి.ఎస్.ఆర్. కళాశాల కార్యదర్శి, కరస్పాండెంటు డాక్టరు గంజాం రామచంద్రయ్యలు విన్న ప్రకటన చేస్తూ ఈ కింది విధంగా తెలియచేశారు.

ఒంగోలు కాలేజీ అధ్యాపకులకు గత అయిదుసంవత్సరాల కాలానికి ఇవ్వవలసిన జీతంలో రెండు నెలలకు మాత్రమే విత్త ఉండగా, రు 62 వేలు ప్రభుత్వపు గ్రాంటు 1967-68 బాపకు సుమారు రూ 30 వేలు, 1968-69 బాపకు సుమారు రు 70 వేలు మొత్తం లక్ష రూపాయలు దాక వలిచి ఉన్నది.

అయినప్పటికి మార్చి 31 వ తేదీతో అంతమైన రెండు సంవత్సరాలలో 24 నెలల జీతాలు, యు జి సి. స్కేళ్ళ అమలు తేదాలు పూర్తిగా ఒప్పాడా మార్చి నెలలో అనవరి నెల జీతం యు.జి.సి. స్కేళ తేదా (సుమారు నెలజీతంతో పరయేన మొత్తం) ఒప్పాడా చేయబడివుండగా ఏప్రిల్ ఒకటవ తేదీన "ధరణా" నిరశనవ్రతం చేసి నోటీసును అధ్యాపకులు జారీ చేశారు.

ఏప్రిల్ పాలుగవ తేదీన పాలకవర్గం వారు నోటీసులో చేర్చబడిన ఉపాధ్యాయులందరిని సమావేశపర్చి, ప్రభుత్వం గ్రాంట్ల ఒప్పాడలోని అలస్యానికి పాలకవర్గంవారు వివరణ చేయకలిగినదని కొందరి, త్వరలోనే గ్రాంటు ఒప్పాడకొరకు పర్యటకులు వినియోగించి రెండు నెలల జీతాలను ఒప్పాడ చేయడానికి ప్రయత్నం చేసెదమని తెలిపారు.

ఆ రోజు సాయంత్రం ఉపాధ్యాయులు మరల అందరు చేర్చబడిన మరొక నోటీసు ఇస్తూ, వారు తెలిపిన తేదీలో గా, వారి కోర్కెలను తీర్చనిచో వారు "ధరణ, నిరశనదీక్ష" నిరమించమని తెలిపారు. పాలకవర్గం వారు తమ శక్తి కొలది ప్రయత్నించగలమని ప్రిన్సిపాల్ ద్వారా తెలియపరిచారు.

అయినప్పటికి, ఉపాధ్యాయులు ఒక రోజు "ధరణ, నిరశనదీక్ష" చేయడం ఎంత మాత్రం తమ వృత్తి గౌరవాలకు సమంజసంకాని, ఉచితంకాని కాదని పాలకవర్గం వారు భావిస్తున్నారు.

"గత సంవత్సరాలలో పాలకవర్గం వారు కళాశాల అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు లక్ష రూపాయలు ఖర్చుపెట్టితిమే గాక, కాలేజి రికరింగ్ వ్యయం కొరకు సుమారు అర లక్ష ఇప్పటికే ఖర్చుచేసి వున్నారు.

"ప్రభుత్వం గ్రాంట్లు చెల్కు ప్రకారం సకాలంలో రానందుకాలం, అధ్యాపకులు అసంతృప్త కళాశాల పాలకవర్గంపై కట్టి ప్రత్యక్ష చర్యలకు దిగడం ఎంత మాత్రం న్యాయసమ్మతం కాదని సహృదయులు గ్రహించగలరని మా విశ్వాసం."

తిరుపతిలో కుటుంబ నియంత్రణ శిబిరాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కె. భూషణరావు, సభాధ్యక్షులు శ్రీ ఎమ్ అనంతశయనం అయ్యంగార్, చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. అచంటలను చిత్రంలో చూడవచ్చు

పల్లెలు-పట్టణాలు

తెనాలి : "ధ్వన్యనుకరణ చక్రవర్తి" శ్రీ వేరెళ్ళ వేణుమాధవకు ఇక్కడి శ్రీ బాపనీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం మీటింగ్ హాలులో మొన్న సన్మానం జరిగినది. సభకు శ్రీ తెల్లకుల వెంకటేశ్వర్లుగుప్త అధ్యక్షత వహించారు. పురోహిత సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గొంబూరి బుంగబయోశ్వరరావు సన్మాన పత్రం అర్పిస్తూ శ్రీ వేణుమాధవ్‌కు రు. 116లు నగదు, షాల్ బహూకరించారు. సన్మానితులు తమకు జరిగిన సన్మానానికి ఉచిత రీతిన కృతజ్ఞతలను తెలిపి, ధ్వన్యనుకరణను ప్రదర్శించారు.

చీరకలూరిపేట : పి యో జ క వర్గం స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ బారిన లక్ష్మీకాంతయ్య ఆకస్మాత్తుగా గుండె ఆగి గత నెల 26 వ తేదీన మరణించారు. నియోజకవర్గ స్వతంత్రపార్టీ కార్యవర్గం అయిన తమకుటుంబానికి గాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది.

రణసలం : మొన్నజిలా పరిషత్తు చైర్మన్ శ్రీ గొర్ల శ్రీరాములనాయుడు రణస్థలం బాలికలు పైదిక్షిమవరం, పరిగి, మరువాడ, కొండమామగాం, బుడిమూరు, లాసేటిపాలెం గ్రామాలలోని 142 హరిజన కుటుంబాల వారికి రు. 14,200 లను పంచారు.

గరుడభద్ర : పలాస పబ్. కాలూకా గ్రామోద్యోగుల సంఘం శ్రీ ఎస్. గోవిందమూర్తి ఎట్నాయక్ అధ్యక్షతన మొన్న సమావేశమైనది. సహాయ నిరాకరణలో అందరు గ్రామోద్యోగులు, గ్రామవాలంటర్లు పాల్గొంటున్నారు. శ్రీ ఎస్. జి మూర్తి ఎట్నాయక్, శ్రీ బోలాకి సూర్యనారాయణ, శ్రీ పి. శ్రీకాకుళం ప్రసంగించారు.

శ్రీకాకుళం : కొండిమిట్ట నగిరిపీఠిలో ముగిసిపోయి అప్పారి ప్రధానోపాధ్యాయుడు పాలకం డాక్టరు కొమ్మేశ్వరరావు అధ్యక్షతన "సాహిత్య శిరోమణి" శ్రీ గారి పెద్దరామ సుబ్బారావు ప్రధానోపాధ్యాయులుగా తిక్కిన్నా ఉయంత్యుత్సవం మొన్న జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ. వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

బందరు : భారత సేవక సమాజ్‌లో ముఖ్యకార్యకర్తగా వ్యవహరించి బాల్య ఉద్యమంలో బహుమతులు పొందిన ప్రముఖ క్రీడాకారుడు శ్రీ కె. బ్రహ్మయ్య నాయుడు నాయుడ డిశ్ సబ్ ఇన్‌స్పెక్టరుగా ఎన్నికయి శిక్షణకు వెడుతున్న సందర్భంగా గిరి గార్డెన్స్‌లో ఆయనకు వీడ్కోలు సన్మానం జరిగినది. సభకు ముదినివలస్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ పన్నాల వేణుగోపాలరావు అధ్యక్షత వహించి ఆశీర్వదించారు. శ్రీ అర్. కె. మాధవ్ స్వాగతం పలికారు. స్వర్ణచంద్ర వాచికి పేవకులుగా శ్రీ బ్రహ్మయ్య నాయుడు పేవలను ప్రశంసిస్తూ శ్రీ కీలంశెట్టి శ్రీధరం నాయుడు, శ్రీ పద్దూరి సుబ్బారావు ప్రసంగించారు. శ్రీ అర్. కె. మను వందన సమర్పణం చేశారు.

గుంటూరు : పరిచర్ల పేటలోని శ్రీసీతారామాంజనేయస్వామి వసంత నవరాత్రోత్సవాలలో మొన్న సంగీతవిద్వాన్ శ్రీ పురాణం పురుషోత్తమశాస్త్రి పాటకచేరి చేశారు. సంఘం కార్యకర్త శ్రీ వి. వి. నరసింహదాస్యులు స్వాగతంచెప్పి శ్రీ శాస్త్రిని పరిచయం చేశారు. శ్రీ సి. హి. ఎస్. దాస్ శ్రీ శాస్త్రి ప్రతిభను ప్రశంసించి సంఘంవారు రూపొందిన సూచన వస్త్రాలనిచ్చి సన్మానించారు.

అంకాళమ్మ గూడూరు : కడప జిల్లా అంకాళమ్మ గూడూరులో జిలా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తృతీయ వార్షికోత్సవ సమావేశం శ్రీ జి. మురారెడ్డి అధ్యక్షతన జరిగినది. ప్రత్యేక అహ్వానంతో డాక్టరు ఎ. చంద్రారెడ్డి హాజరయ్యారు.

పొన్నూరు : గరికపాడు ఎంపాయితీ వారు శ్రీ రావి కొండలరావు అధ్యక్షతన మొన్న సమావేశమై నూటికి నూరుపాళ్ళు పన్నులు వసూలు చేసినందుకు పంచాయితీ ఉద్యోగులందరిని సహకరించిన ప్రజలకు ధన్యవాదాలర్పించారు.

కోసూరు : కృష్ణాజిలా కోసూరు పంచాయితీలో 10-3-69 నాటికి అన్ని పన్నులు వసూలు అయినవి. 29,650 లు గత సంవత్సరాల కంటే ముందుగా నూటికి నూరు పాళ్ళు వసూలు చేశారు.

తరిగొప్పుల : గన్నవరం సమితి తేలప్రోలు పంచాయితీకి చెందిన అప్పిరికాలపన్నుల వసూళ్ళు నూరుపాళ్ళు పూర్తయినవి సర్పంచ్ శ్రీ గుంటక పుల్లారెడ్డి తెలిపారు. ఈ పంచాయితీలో ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు శ్రీ ఎస్. పాణిశర్మ పంచాయితీ సిబ్బంది సహకారంతో ఈ వసూళ్ళు జరిగాయని ఆయన పేర్కొన్నారు.

మొవ్వ : ఇటీవల కృష్ణా జిల్లా టీచర్సు గిల్డుకు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ వి. ప్రభాకరరావును ఇక్కడి పరిషత్తు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన పాఠశాల పాధ్యాయ సంఘంవారు సూతన వస్త్రాలతో సన్మానించారు. సభలో సర్వశ్రీ రెండుచింతల నాదారయ్య, డి. నారాయణరావు, కాతిపేని రామదాసు, కాతిపేని భాస్కరరావు, కాతిపేని అంకిపేడు, మందవ నారాయణరావు, కొడాలి వెంకటేశ్వర్లు, దోనవూడి గోపాలకృష్ణ ప్రసంగించారు.

బద్వేలు : కడప జిల్లా దళిత జాతుల సంఘం వైస్ ప్రెసిడెంటు శ్రీ ఆర్. గోపాల్ అధ్యక్షతన ఇటీవల ఇక్కడి కేంద్రమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ 62వ జన్మదినోత్సవం జరిగినది.

నందివెలుగు : కృష్ణా జిలాలోని నందివెలుగు పంచాయితీకి 1968-69 అప్పు రకాలైన పన్నులు, పీజులు నూరు శాతం వసూలు అయినట్టుగా ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు శ్రీ పి. వి. రామయ్య తెలియజేశారు.

చీరకలూరిపేట : నాదెండ్ల బాక్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి ఏడుగురు డైరెక్టర్ ఎన్నిక జరిగినది. సర్వశ్రీ పి. ప్రకాశరావు, కె. పి. వీరారెడ్డి, ఎస్. కోటేశ్వరరావు, ఆర్. కృష్ణమూర్తి, కె. అనందరావు, టి. పురుషోత్తం, ఎం. అదినారాయణ గెలుపొందారు.

వాకాడు : పంచాయితీ సర్పంచ్ 'పద్మశ్రీ' ఎస్. బాలకృష్ణారెడ్డి సహకారంతో పంచాయితీపన్నులు 1968-69కి పూర్తిగా నూటికి నూరుపాళ్ళు వసూలు చేశారు.

చేవేండ్ర : అప్పర్ ప్రైమరీ స్కూలు వార్షికోత్సవం మొన్న శ్రీ పిన్నెంటి పమిదేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. కొటిమార్య ప్రకాశరావు, శ్రీ ఈమని వీరరాఘవరావు, డి.డి.ఓ. శ్రీ ఎస్. దశరథరామయ్య, కె. శ్రీ పాంబిరెడ్డి, శ్రీ ఏ. ఏ. ప్రసాదరావు ఉపన్యసించారు. శ్రీ జి. వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు. జనసంబంధశాఖ సిబ్బంది ప్రదర్శన ఏర్పాటుచేశారు.

నరసాపురం : కాలూకా గ్రేయిన్ సర్వేయింగ్ అసిస్టెంటు శ్రీ మహమ్మదుమీరా సహిత్ ఇక్కడి నుంచి బదిలీ అయిన సందర్భంగా వీడ్కోలు, అయన స్థానానికి వచ్చిన శ్రీ అకుల సత్య అప్పారావుకు స్వాగతంచెప్పుతూ నరసాపురం, మొగల్తూరు మిల్స్ లిమిటెడ్, రైస్ మర్చంట్సు అసోసియేషన్ వారుస్థానిక పైలర్ పేట ముదినివలస అప్పారి ప్రయిమరీ స్కూలులో మొన్న సభను ఏర్పాటుచేశారు. సభకు ముదినివలస కౌన్సిలర్ చైర్మన్ శ్రీ చెరిమరి లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. శ్రీ కోటిపల్లి గోపాలకృష్ణారావు, శ్రీ బోలిశెట్టి సత్యనారాయణ ప్రసంగించారు.

పరదయ్యపాలెం : ఇటీవల స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 10, 11 వ తరగతుల విద్యార్థుల వీడ్కోలు సభ జరిగినది. పాగిలపూడి ఉన్నత పాఠశాల ప్రధాని శ్రీ సి. ఎస్. పరదాదారి అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధాని శ్రీ ఎం. అప్పారావు స్వాగతం పలికారు. తొమ్మిదవ తరగతి తరపున కుమారి ఉమాపార్వతి వీడ్కోలు సందేశమిచ్చారు. పదవ తరగతి తరపున కుమారి భారతి, 11 వ తరగతి తరపున కుమారి విజయ కృతజ్ఞతలను తెలిపారు. సత్యసాయి ఎస్. డి. ఐ. శ్రీ వి. ప్రేమయ్య హితోక్తులు చెప్పారు. సర్వశ్రీ టి. రామకృష్ణారెడ్డి, డి. రాంగోపాలరావు, డి. ముదికృష్ణమనాయుడు, వి. మోహనరామిరెడ్డి, వి. నరసింహులుశెట్టి, జి. రామచంద్రరాజు, ఎ. ముదిరత్నం నాయుడు కె. జనార్దనం, లక్ష్మయ్య, జార్జి తదితరులు విద్యార్థులను ఆశీర్వదించారు.

"అరెస్టు చేసినవారిని విడుదల చేయాలి"

నరసంపేట నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసంపేట, ఏప్రిల్ 13— ప్రత్యేక తెలంగాణా ఆందోళన, సందర్భంగా ఇంత వరకు ప్రభుత్వం గైకొన్న చర్యలు కార్యరూపం దాల్చనందున, తెలంగాణా ప్రజాపీఠంలో ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిలుతున్నదని. శాంతియుతంగా విద్యార్థులు నిరాహారదీక్షలు జరుపుతున్నారని, అయినా ప్రభుత్వంవారు విద్యార్థుల శిబిరాలను తీసివేయడం, వారిని, ఇతర తెలంగాణా వాసులను అరెస్టు చేయడం చూస్తే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రభుత్వం పీఠి. ప్రిటిష్ ప్రభుత్వం అవలంబించిన దాపరికంకే మిన్నగా వున్నదని భావించవలసి వస్తున్నదని నరసంపేట పంచాయితీ సమితి ప్రెసిడెంటు శ్రీ గిడుటూ ప్రకాశరెడ్డి, జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ ఎస్. నారాయణరావు కలిసి చేసిన సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

తెలంగాణా ఉద్యమం సందర్భంగా ప్రభుత్వం అరెస్టుచేసిన విద్యార్థులను, నాయకులను, ప్రజలను బేషరతుగా విడుదల చేయవలసిన. తెలంగాణా ప్రజల న్యాయమైన కోర్కెలను శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సూచించిన మేరకు పరిష్కరించవలసిన వీరు ప్రభుత్వాన్ని అర్థించారు.

బాలికల నిరాహారదీక్షలు

నరసంపేటలో ప్రత్యేకతెలంగాణా రాష్ట్రావతరణకై బాలికలు కూడా ఏడవ తేదీ నుంచి రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు.

నరసంపేట కాలూకా విద్యార్థులు ఇక్కడి మొన్న సమావేశమై ఎస్తుతం జరగుతున్న ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని బలపరుస్తూ 15 వ తేదీన నరసంపేటలో కూడా ప్రత్యేక తెలంగాణా పదన్ను జరుపడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడే వరకు ఎట్టి త్యాగాలకైనా సిద్ధంగా వున్నామని వారు ప్రమాణం చేశారు.

144 వ సెక్షన్

ప్రత్యేక తెలంగాణా ఆందోళన సందర్భంగా నరసంపేటలో శుక్రవారి నుంచి 14 వ తేదీ వరకు 144 వ సెక్షన్‌ను విధించారు.

ప్రస్తుతం ఇక్కడ పరిస్థితి ప్రశాంతంగానే వున్నది.

పెదవడ్లపూడిలో చెరకుతోట దగ్ధం

విజయవాడ, ఏప్రిల్ 13— గుంటూరు జిల్లా పెదవడ్లపూడిలో మొన్నరాత్రి సుమారు 15 ఎకరాల చెరకుతోట దగ్ధమైపోయింది.

పెమగిరి వీచిన సందర్భంగా విద్యుత్ శక్తిపోకి ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తున్నది.

పూరి తుపరిలు పడుతున్న చేలలో మంటలు వ్యాపించాయి.

సుమారు అరలక్ష విలువచేసే పైరు పట్టమైనట్టు అనధికార అంచనాద్వారా తెలుస్తున్నది.

ఆకాశవాణి

మంగళవారం ఏప్రిల్ 15

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని, 6.40 అంగ్లములో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంగీత శిక్షణ (జూనియర్లకు) 8.15 అంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 పనిపాటలు, 1.30 అంగ్లములో వార్తలు, 1.45 పనిదినంటలు 1.50 తెలుగులో వార్తలు, 2.00 వాతావరణమూచన, సా॥5.55 స్థానిక ప్రకటనలు. 6.00 అంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు, 6.10 పురాణ కాలక్షేపం, 6.30 తల్పలత, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు, 7.45 రేడియో వార్తావాహిని, 8.15 ఢిల్లీ నుంచి రిలే, 8.20 గానసుధ 9.00 అంగ్లంలో వార్తలు. 9.15 లలిత సంగీతం, 9.30 సంక్షిప్త శబ్ద చిత్రం 10.30 అంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.35 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 విజయవాణివలె, 7.45 సంక్షిప్తరసం, 7.55 సూక్తిముక్తావళి, 8.00 హిందీలో వార్తలు, 8.15 అంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 పనిపాటలు, 1.30 అంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 ప్రసార విశేషాలు, 6.00 అంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పద్యపఠనం, 7.30 లలితసంగీతం, 7.45 వార్తావాహిని, 8.05 మీదుకోసిన పాటలు, 8.45 గానసుధ 9.00అంగ్లంలో వార్తలు, 9.15 వరకట్నం సంక్షిప్త శబ్ద చిత్రం, 10.30 అంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 అంగ్లములో వార్తలు 6.45 సుగంధసంగీత 7.00 వయోలిన్ మ॥ 2.00 శాస్త్రీయ సంగీత. 2.30 స్త్రీల కార్యక్రమం, 3.00 ప్రవచనం 3.15 రేడియో న్యూస్‌రీల్ 9.00 చిత్రమిదే 9.15 ఉర్దూలో వార్తలు, 10.00టామ్‌రాప్ 10.30 జనగణమన, ప్రసార సమాప్త

భీమడోలు వద్ద పాలను చలువచేసే కేంద్రం

భవన నిర్మాణానికి జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ రామజోగయ్యచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఏలూరు, ఏప్రిల్ 13—

ఇక్కడకు సమీపానగల భీమడోలు వద్ద, జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మొన్న జరిగిన సభలో నాలుగు వేల లీటర్ల పాలను చలువచేసే కార్యక్రమం నిమిత్తం భవన నిర్మాణానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సిహెచ్. వి. హెచ్. రామజోగయ్య శంకుస్థాపన చేశారు.

ఇందు నిమిత్తం జిల్లా పంచాయితీ సమితి లక్ష రూపాయలను కలెక్టరు విరాళంగా యిచ్చారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షోపన్యాసం చేస్తూ ఇటీవల ఏటి పాలు చలువ కేంద్రంపట్ల ఏర్పడ్డ ప్రాంతంలో వున్న రైతులకు ఉపాధి కొరకు పాల సంవత్సరం పొడవునా కలుగుతుందని, రైతులు ఈ కేంద్రానికి సమగ్రంగా పాలు సరఫరా చేయాలని అభ్యర్థించారు. ఈ పథకం ప్రజల పాల ఆవశ్యకతను పూర్తిగా తీర్చగలదని, కృష్ణాజిల్లాలో వి పాల పొడి ఫ్యాక్టరీని, పశువుల కొనుగోలుకు ప్రైవేటు బ్యాంకులు యిస్తున్న ఋణాలను రైతులు వినియోగించుకోవచ్చునని తెలియజేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు ప్రసంగిస్తూ ఈ పాల చలువ కేంద్రం భీమడోలు ప్రాంతాన్నే కాక, పెదపాడు, ఏర్లమర్రు మండల ప్రాంతాలకుకూడా వినియోగపడుతుందని తెలియజేస్తూ, ఈ సందర్భంగా కలెక్టర్ కృషిని బహుధా ప్రశంసించారు.

ఈ పథకం వివరాలకు, విస్తృత పథకాభివృద్ధి కార్యక్రమం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎం. పూర్ణచంద్రరావు వివరిస్తూ పాలను పెద్ద మొత్తాలలో సప్లయి చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో పాలసేకరణ 21వ తేదీనుంచి ప్రారంభం కాగలదని ఆయన తెలిపారు.

ఈ పథకం నిమిత్తం రెండు ఎకరాల స్థలాన్ని మంజూరు చేసినందుకు భీమడోలు శ్రీయుతులు కె. ఏ. ఎస్. దాస్, మోదుకూరి జాన్సన్, కోలానంద్, రామమోహనరావు సమితి అధ్యక్షులు శ్రీ వి. బంగారయ్య, ఏలూరివత్తు చైర్మన్‌కు అభినందనలు తెలియజేశారు.

అసిస్టెంట్ మిల్క్ కమిషనర్ శ్రీ వి. నారాయణరావు, భీమడోలు సర్పంచ్ శ్రీ గోపాలకృష్ణయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు.

వి. డి. ఓ. శ్రీ ఎ. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

"ఒకరిపై ప్రేమ మరొకరిపట్ల ద్వేషం కారాదు"

పినీనటుల అభిమాన సంఘాలకు గుంటూరు సభలో హితవు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 13— శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అభిమాన సంఘాన్ని గుంటూరులో ఏర్పాటుచేసిన సందర్భంగా జరిగిన బహిరంగసభకు కానన పట్టుల. మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహిస్తూ, "ఎవరు స్థాపించిన కళారాధకులు జిల్లా కేంద్రాలలో అయినా కళాభవనాలను నెలకొల్పడానికి తోడ్పడాలి. యువకులు అభిమాన సంఘాలను ఏర్పాటుచేసికోవడమే కాక వారిలోని కళాత్మక పుణ్యాన్ని పంపాదించుకోవాలి. ఒకరిపై అభిమానం మరొకరిపై ద్వేషం కారాదు" అని హితవు పలికారు.

సభను శ్రీ పోసాని సాంబశివరావు ప్రారంభించారు. తొలుత శ్రీ బి. వెంకట స్వామి స్వాగతం పలికారు.

ఉత్తమమైన కళాకారుల అభిమాన సంఘాలు ఏర్పడడం ముదావహమంటూ శ్రీయుతులు కె. ఏ. ఎస్. దాస్, మోదుకూరి జాన్సన్, కోలానంద్, రామమోహనరావు ప్రభృతులు ప్రసంగించారు.

నటునికి సన్మానం

గుంటూరు, ఏప్రిల్ 13 — స్థానిక మద్రాసు బజారు హోర్ సేల్ టొమెరెండ్ మర్చంట్స్ అసోసియేషన్‌వారు నిర్మించిన కళ్యాణవేదికపై శ్రీరామనవమిసందర్భంగా చేబ్రోలు యువజన సంఘంవారు ప్రముఖ రంగనటులవుటుడు డాక్టరు తరణికి సన్మానించారు. సన్మాన సభకు ఆంధ్ర విజ్ఞాన లలిత కళాపరిషత్తు కార్యదర్శి శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు అధ్యక్షత వహించారు. చేబ్రోలు యువజనసంఘం తరపున శ్రీ ఏ. ఎస్. ఎస్. శాస్త్రి తొలుత స్వాగతం పలికారు.

వర్తకుల సంఘం

గుంటూరు, ఏప్రిల్ 13— ఇటీవల గుంటూరు పట్టణంలోని రెడీమేడ్ దుస్తుల వర్తకులు, ఉత్పత్తిదారులు కలసి ఏర్పరచిన "గుంటూరు రెడీమేడ్ (డిస్టిలర్స్, మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్" ప్రథమ వార్షిక సమావేశం శ్రీ కళ్యకానుమేశ్వరి పత్రంలో జరిగినది. సమావేశంలో ఈ కింది వారిని అధికారవర్గంగాను, కార్య నిర్వాహక పక్షంగాను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు:

అధ్యక్షులు:- శ్రీ కె. పున్నయ్య. ఉపాధ్యక్షులు:- శ్రీ డి. వి. సుబ్బారావు. కార్యదర్శి: శ్రీ జె. వెంకటేశ్వరరావు. సహాయ కార్యదర్శి:- శ్రీ వి. బ్రహ్మయ్య కోశాధికారి, శ్రీ ఎం. సుబ్బారావు.

కార్యవర్గం సభ్యులు: సర్వశ్రీ జి. రాధాకృష్ణమూర్తి, కె. ఏడుకొండలు, ఎస్. జీలాని, కె. వెంకటరత్నం, మహ్మదుదాన్, కె. ఫాదాపీ, కొలగాని సుబ్బారావు.

గ్యాంగ్‌మన్ సమయస్ఫూర్తి

రాయచూర్-గుంతకల్లు సెక్షన్‌లో రైలు ప్రమాదం తప్పిన స్థితి

గుంతకల్లు, ఏప్రిల్ 13— బొంబాయి-మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైలుకు మొన్న ఘోరమైన ప్రమాదం వాటిలేదేగాని గ్యాంగ్‌మన్ సమయస్ఫూర్తితో, సకాలంలో అప్రమత్తై కొన్నందువలన దుర్ఘటన జరుగకుండా తప్పిపోయింది.

రాయచూరు, గుంతకల్లు సెక్షనులోని నంచెర్ల, మొగంపల్లి స్టేషన్లమధ్య రైలు పట్టాల ఫిష్‌ప్లేట్లు తొలగించబడి వుండడం గ్యాంగ్‌మన్ గమనించాడు.

ఆ సమయానికి సమీపంలోనే తన పని చూచుకొనేందుకు అతను కాలినడకను వెడుతున్నాడు. బొంబాయి-మద్రాసు ఎక్స్‌ప్రెస్ ఇండి వేగంగా వస్తూ వుండగా దానికి ఎదురుగా పరుగెత్తి చేతులు ఊపాడు. డ్రైవరు వెంటనే బ్రేకులువేసి ఇంజిని ఆపాడు

ఎవరూ గాయపడలేదు

ఇండిగో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు కృతజ్ఞతతో అక్కడికక్కడే విరాళాలు పోగుజేసి 125 రూపాయలు గ్యాంగ్‌మన్‌కు బహుమతిగా దక్షిణ రైల్వే చీఫ్ ఇంజినీర్ ద్వారా ఇప్పించారు

" అప్పుడు చీఫ్ ఇంజినీర్ గుంతకల్లులోనే వున్నాడు.

శ్రీ కె. ఆర్. అమోస్ విడుదలకై రిలే నిరాహార దీక్షలు

తెలంగాణా ఎన్. జి. ఓ.ల సంఘం ఖమ్మం శాఖ అధ్యక్షుని వివరణ

ఖమ్మం, ఏప్రిల్ 13— తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. అమోస్‌ను నిర్నిబంధంగా తక్షణమే విడుదల చేయాలని, తదితర కోర్కెలను వెంటనే పరిష్కరించాలన్న విషయంపై ప్రభుత్వం ప్రజల దృష్టిని కేంద్రీకరించడానికి నిమిత్తం, జిల్లావారీ నిరాహారదీక్ష జరుపుతున్నట్లు తెలంగాణా ఉద్యోగులలో తొమ్మిదవ రోజున పాల్గొన్నవారు: శ్రీయుతులు ఎ. సుబ్రహ్మణ్యం, ఎమ్. డి. పకీర్ అలీ, ఎం. శంకరనారాయణ, కె. సీతారామారావు, ఆర్. జగన్నాథం, ఎ. పుల్లయ్యలు ప్రభృతులు తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘంలోని ఖమ్మం శాఖ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. కృష్ణ తెలియజేశారు.

ఏడవ రోజున శ్రీయుతులు వి. ఎల్లన్న, ఏ. మల్లయ్య, జె. రామారావు, సిహెచ్. కేశవులు, కె. ఎస్. రంగాచారి వి. సీతారామారావు, సుహమ్మద్ అబీదుద్దీన్ అహమ్మద్, ఎ. కోటేశ్వరరావు, వి. నరసింహమూర్తి ప్రభృతులు నిరాహారదీక్ష చేశారు. ఈ సంఘం. ఖమ్మంశాఖ కార్యదర్శి తెలిపారు.

పాల్వంచలో రిలే నిరాహారదీక్ష

పాల్వంచ, ఏప్రిల్ 13— తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. అమోస్‌ను తక్షణమే విడుదల చేయాలని పాల్వంచ వద్ద జరిపిన రెండవ రోజు దీక్షలో శ్రీ యుతులు కె. మోహనరావు కె. నరసయ్య పాల్గొన్నట్టు స్థానిక టి. ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ వి. జగన్నాథం తెలియజేశారు.

నిర్బంధితులను తక్షణమే విడుదల చేయాలి"

అఖిల తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం సభ్యుని అభ్యర్థన

కరీంనగర్, ఏప్రిల్ 13— అఖిల తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం సభ్యులు శ్రీ బి. వి. రావుచే ఒక పత్రికా ప్రకటన చేస్తూ, శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న తెలంగాణా వారిపై పోలీసుల కాపుణ దుర్మార్గాలను నిశితంగా ఖండించారు.

సికిందరాబాద్, గజ్వాల్‌లలో ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న అమాయక ప్రజలపై అనవసరంగా పోలీసులు కాల్పులు జరిపారని, నిజక్షణాయుతంగా తెలంగాణా ఆందోళనకారులను సామూహికంగా నిర్బంధించేందుకు పోలీసులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని, వి. ఆర్. ఎ. వి. 151, వి. డి. యాక్టు క్రింద అరెస్టుచేసిన వారందరిని తక్షణమే విడుదల చేయాలని శ్రీరామన్ అభ్యర్థించారు.

నిర్బంధితులు, తాము విడుదలయ్యేంత వరకు నిరవధిక నిరాహారదీక్ష చేయాలని తెలంగాణా ప్రజలు, విద్యార్థులు తమ ఆత్మాహుతికై ప్రశాంతంగా సుర్యగమించాలని ఆయన కోరారు.

నెల్లూరు జిల్లా అభివృద్ధి సంఘం

కోవూరులో సమావేశమై అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష

కోవూరు, ఏప్రిల్ 13— ఇటీవల ఇక్కడ జరిగిన జిల్లా అభివృద్ధి సంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ గత సంవత్సరంలో వ్యవసాయ కార్యక్రమాలను అమలుపరచడంలో కోవూరు సమితి ప్రజలు సహకరించినందుకు నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. శంకరన్ హర్షాన్ని వెలిబుచ్చారు.

1968-69 సంవత్సరంలోని కార్యక్రమాలను సంఘం సమీక్షించింది.

మెమరబిలిస గ్రామాలు పెద్దులపాలెం, ఉల్లగుంటపాలెం, చౌటపూడెం గ్రామాలకు రోడ్ల నిర్మాణం నిమిత్తం 20 వేల రూపాయల మంజూరు చేయగలమని కలెక్టరు వాగ్దానం చేశారు.

సమితిలో అక్రమంగా నిర్వహింపబడుతున్న ప్రాథమిక విద్యా కార్యక్రమం ఎట్ల శ్రీ శంకరన్ ఎంతోమన్ని వ్యక్తపరచారు.

కోవూరు పంచాయతీ సమితిని జిల్లాలో మోడల్ సమితిగా రూపొందించాలని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎస్. ఉందశేఖర రెడ్డి కలెక్టరుకు సూచించారు.

కావలిపట్టులు శ్రీయుతులు వి. పాపిరెడ్డి, సీమారెడ్డి వెంకటరెడ్డి, ఎస్. వేమయ్య, వ్యవసాయశాఖ డివ్యూటీ డైరెక్టరు శ్రీ ఎ. సుబ్బరాజు, కావలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, తదితరు జిల్లా అధికారులు, గ్రామ పంచాయతీ అధ్యక్షులు హాజరయారు.

రాష్ట్రంలోని తొలి పరిశ్రమసంక్షేమాన్ని కొలగించడానికి ప్రభుత్వం తన్నుతా తీసుకోవడతోటే తమిళనాడు కాంగ్రెసు ఆందోళనను ప్రారంభించగలదని రాష్ట్రకాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వి. సుబ్రహ్మణ్యం హెచ్చరించినట్టు మద్రాసు వార్త.

రాష్ట్రంలో గురునానక్ ఫౌండేషన్ శాఖ

తమిళనాడు గవర్నర్ సర్దార్ ఉజ్జలసింగ్‌చే ప్రారంభోత్సవం

జాతీయ సమైక్యతకు దోహదం చేయగలదని సభలో వక్తల అభిభాషణ

హైదరాబాద్, ఏప్రిల్ 13—

శిక్షుల గురువైన గురునానక్ యాభైవ శత జయంత్యుత్సవం సందర్భంగా, గురునానక్ ఫౌండేషన్ సంస్థ ఆంధ్రప్రదేశ్ శాఖకు తమిళనాడు గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

విశ్వవిద్యాలయాలలో గురునానక్ విద్యాపీఠాల స్థాపన, సమిష్టి రచనలను భారతీయ, విదేశభాషలలోకి తర్జుమా, గ్రంథాలయాల స్థాపన, మతపరమైన గీతాలు, కీర్తనల రికార్డులను, ఎట్టిలను రూపొందించడం మొదలయిన కార్యక్రమాల నిర్వహణకు ఈ ఫౌండేషన్ ఉద్దేశిస్తున్నది.

ఈ సందర్భంగా సర్దార్ ఉజ్జల్‌సింగ్ ప్రసంగిస్తూ, భారతీయులంతా ఒకే జాతి అన్న దృక్పథాన్ని మొట్టమొదట మాచించిన ప్రథమ భారతీయుడు మహాగురు గురునానక్ అయిపుంటారని, ఆయన బోధనలు, లక్ష్యాలను, సమగ్రంగా, లాభదాయకంగా ప్రస్తుత పరిస్థితులకు అన్వయించుకొనవచ్చునని ఉద్బోధించారు.

దేశంలో కులవ్యవస్థ పట్ల సహించరాని రీతిలో రెండవ రూపంలో ప్రబలివున్నదని మరియు భాషల ప్రాతిపదికపై విభజనలు వున్నారని, ఆంధ్రప్రదేశ్ శాఖ గురునానక్ పండేళ్ళను ఎదారంచేసి జాతీయ సమైక్యత, ప్రపంచ సౌభ్రాతృత్వాలకై అవిశ్రాంతకృషి జరుపగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

పథకం అధ్యక్షత వహించిన పాటియాలా మహారాజా, సర్దార్ యాదవేంద్ర సింగ్ ఉపన్యసిస్తూ, ఫౌండేషన్ రాష్ట్ర శాఖకు అధ్యక్షత వహించడానికి అంగీకరించిన రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శాఖ అన్ని కార్యక్రమాలలో కేంద్ర వ్యవస్థ పక్షాన సహాయాన్ని విస్తరింపజేయగలదని పాటియాలా మహారాజా తెలిపారు.

శ్రీ వి. వి. రాజు ప్రసంగిస్తూ, ప్రస్తుత అల్లకల్లోల పరిస్థితిలో గురునానక్ బోధనల ప్రచారం ఎంతైనా తగునని, సౌభ్రాతృత్వ దృక్పథం మాత్రమే పోర్పాటు, విచ్ఛిన్నకర శక్తులను ధైర్యంతో, విజయవంతంగా ఎదుర్కొనగలదని వాక్రుపర్చారు.

మహిళా మండలి భవనంమీద ఆడిటోరియం

తెనాలిలో మంత్రిచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఏప్రిల్ 13— స్థానిక మహిళా మండలి భవనంమీద ఆడిటోరియం నిర్మాణానికి మొన్న రాష్ట్ర మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ వెలిగళ్ళ సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. పథకం శ్రీమతి కొల్లా శకుంతలమ్మ అధ్యక్షతన వహించారు.

మండలి అధ్యక్షులు డాక్టరు తలపాలి రుక్మిణీబాయి స్వాగతం పలుకుతూ, ఈ ఆడిటోరియం పథకం, సమావేశాలు జరుపుకొనడానికి ఉపయోగపడగలదని, సుమారు మూడువందలమందికి జాగా ఉండగలదని, నిర్మాణం త్వరలో పూర్తికావడానికి మహిళలు, పెద్దలు సహకరించవలెనని విజ్ఞప్తి చేశారు.

డాక్టరు రుక్మిణీబాయి చిత్రపటాన్ని మంత్రి ఆవిష్కరించారు.

ఆడిషనల్ పబ్లిక్ హెల్త్ శ్రీ జి. పుల్లిరెడ్డి, ఆడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ గంటి గోపాలం, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేదూరి నాగేశ్వరరావు పథకం ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీమతి బోయపాటి మల్లమ్మదేవి వందనసమర్పణంతో కార్యక్రమం ఆద్యంతంగా ముగిసినది.

నెల్లూరు జిల్లాలో పంపుసెట్ల వాడకం

ఇంజనీరు శ్రీ బి. వి. కృష్ణారావు వివరణ

కోవూరు, ఏప్రిల్ 13— నెల్లూరు జిల్లా కోవూరు సమితికి చెందిన చెర్లపాలెంలో ఇటీవల ట్రాన్స్‌ఫార్మరును వెలకొల్పుతూ జిల్లాలో 1967-68 సంవత్సరంలో 1300 పంపుసెట్లకు, 1968-69లో 2 800 పంపుసెట్లకు ఎలక్ట్రికల్ కనెక్షన్లను ఇవ్వనున్నామని మహరం చెందింగ్ ఇంజనీరు శ్రీ బి. వి. కృష్ణారావు పేర్కొన్నారు. మిగిలిన అరు గ్రామాలకు కూడా త్వరలో విద్యుత్ సరఫరా జరుగగలదని హామీ ఇచ్చారు.

అధ్యక్షత వహించిన కావలిపట్టులు శ్రీ సీమారెడ్డి వెంకటరెడ్డి వ్యవసాయానికి విద్యుత్శక్తిని సద్వినియోగం చేసుకోవలసిందిగా రైతులకు సలహా చెప్పారు.

జిల్లాలోని ఒక కోవూరు సెక్షనులోనే 100 డిస్ట్రిబ్యూషను ట్రాన్స్ ఫార్మర్లు వున్నాయని వెల్లడించారు. రైతుల అవసరాలను తీర్చడానికి నార్త్ రాజపాలెంలో మరొక సెక్షనును నెలకొల్పుతామని సూపరింటెండింగ్ ఇంజనీరును కోరారు.

ఎలక్ట్రికల్ డిపార్టుమెంటును ముఖ్యంగా సమితిలో 690 పిల్లల పాయింట్లను నెలకొల్పిన అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ ఎం. పద్మయ్య, జూనియర్ ఇంజనీరు శ్రీ ఎ. బాబూరావును శ్లాఘించారు.

రాజోలులో దోపిడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, ఏప్రిల్ 13— గుంటూరు జిల్లా రేపల్లెకు సుమారు 15 మైళ్ళ దూరనగల రాజోలులో నిన్న తేదీ తెల్లవారుజామున సుమారు 25 మంది మారణాయుధాలతో వచ్చి శ్రీ కొమ్మూరి బాపనయ్య కుమారుడు శ్రీ సుబ్బారావును బరిశతో పొడిచి వారింట్లో గల నగలు, రొక్కం 15 వేల రూపాయలు సొమ్ము దోచుకొనిపోయారు.

శ్రీ జి. బాపనయ్య కుమారుడు శ్రీ వీర మోహనరావు ఇంటిమీదకు కూడా వారువెళ్ళి ఇటుపుట ప్రదేశం కొట్టగా, ఆ సమయంలో వీరమోహనరావు పారిపోగా, ఆయన చెల్లెలిని నానాదిదాలుగా హింసపెట్టి వారింట్లోని నెండి బంగారు నగలు దోచుకొని పోయారు.

ప్రక్కవారు వారిసహాయానికి రాబోగా, వాటువాంబులు ప్రేక్షకులు రిమ్మలారు ఊపి భయపెట్టి దుంపిగుల కార్లలో పారిపోయారు.

వచ్చిన కార్లకు నెంబరు లేదు.

ఈ సంఘటన జాబుకాలోని ప్రజలను కలవరాంతులను చేసినది.

క్రీడాభిరామం

మ్యూనిచ్ వద్ద ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీ

భారత జట్టు కెప్టెన్‌గా శ్రీ అబ్బాస్ హైదర్ నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 13— భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య కార్యదర్శి శ్రీ అబ్బాస్ హైదర్, ఈ నెల 17 నుంచి 27 వ తేదీ వరకు పశ్చిమ జర్మనీలో మ్యూనిచ్ వద్ద జరగనున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో భారతజట్టుకు, క్రీడలో పాల్గొనని కెప్టెన్‌గా నిన్న నియమితులైనారు.

ఈ పరకే పంపబడిన భారత జట్టులో మీర్ ఖాసిం అలీ (జాతీయ ఛాంపియన్ (హైదరాబాద్), ఫరూక్ ఆర్. ఇరోడి (బొంబాయి), కె. జయంత్ (మైసూరు), జి. జగన్నాథ్ (రైల్వేస్) వున్నారు.

మ్యూనిచ్ వద్ద జరిగే ప్రపంచ టేబుల్ టెన్నిస్ కాంగ్రెస్ సభలో కూడా భారత ప్రతినిధిగా శ్రీ అబ్బాస్ హైదర్ పాల్గొంటారు.

వృత్తి క్రీడాకారుడుగా ఎం.ఎల్. జయసింహ

రిష్టన్ క్రికెట్ క్లబ్బుకు దోహదం చేయనున్నట్టు వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 13— 29 సంవత్సరాల నడుస్తున్నట్టి క్రికెట్ క్రీడాకారుడు శ్రీ ఎం. ఎల్. జయసింహ ఈ సీజన్‌నుంచి వృత్తి క్రీడాకారుడుగా రూపొందనున్నాడు.

సెంట్రల్ లంకాషైర్ లీగ్‌లోని రిష్టన్ క్లబ్బుకు సహాయపడే నిమిత్తం ఈయన ఈ నెల 15వ తేదీన ఇంగ్లండ్‌కు వెళ్ళనున్నారు.

ఇండియాలో అధికారయుతమైన 35 టెస్టులలో శ్రీ విజయసింహ ఆడాడు. దేశంలోను, విదేశాలలోను ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్, పాకిస్థాన్‌తో జరిపిన పోటీలలో పరుగు పాల్గొన్నాడు.

ఉధృతంగా బ్యాటింగ్ జరపడంలోను, మీడియంపేస్, ఆఫ్ స్పిన్ బౌలింగ్‌లో ఈయన ఖ్యాతిగడించాడు. 1965-66 సంవత్సరంలో బెంగాల్ జట్టులో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో సాధించిన 250 పరుగులు ఈయన అత్యుత్తమ స్కోరుగా పరిగణిస్తారు. టెస్ట్ మ్యాచ్‌లలో, 1966లో ఢిల్లీవద్ద ఇంగ్లండ్‌తో జరిగిన పోటీలో 123 పరుగులు సాధించడం జరిగింది.

దేశంలో ఇకముందు మిశ్రమ ప్రయత్నాలు ఏర్పాటుకావుచున్నాయని. మిశ్రమ ప్రయత్నాలంటే కాంగ్రెసు పరిపాలన మరీ అధ్వాన్నంగా వున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ పేర్కొన్నట్టు మద్రాసు వార్త.

కుటుంబ నియంత్రణ శిబిరం

తెనాలి, ఏప్రిల్ 13— తెనాలి తాలూకా దుగ్గిరాలలో ఈనెల 20 వ తేదీన సమితి ఆధ్వర్యాన ఫిబ్రవరి 11వ తేదీన ఆసోసియేషన్ ఇండ్ మెడిసిటి వర్క్-వెంటరీలో ప్రారంభించిన కుటుంబనియంత్రణ ట్యూబెక్టమీ శిబిరం ఈ నెల మూడవ తేదీన సమాప్తమైనది.

ఈ సందర్భంగా జరిగిన పథకం సమితి ప్రెసిడెంటు శ్రీ మంచికలపాటి నరసింహారావు అధ్యక్షత వహించారు. బి. డి. ఓ. శ్రీ పి. బాపయ్య స్వాగతం పలికారు. డాక్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేటరు శ్రీ హనుమంతరావు ప్రసంగిస్తూ, ఈ శిబిరాన్ని నిర్వహించిన 20 రోజులలోను 576 ట్యూబెక్టమీ ఆపరేషన్లను చేయడం జరిగినదని తెలియజేశారు.

జిల్లా మెడికల్-హెల్త్ అధికారి శ్రీ డి. మహంతి, గుంటూరు మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసరు డాక్టరు డి. పద్మావతి, డిస్ట్రిక్ ఫ్యామిలీప్లానింగ్ అసిస్టెంట్ సర్జన్ డాక్టరు వై. గోవిందరాజులు, సమితి మెడికల్ ఆఫీసరు డాక్టరు వి. అప్పయ్య, శ్రీ ఎ. పాండురంగారావు ప్రభృతులు ప్రసంగించారు.

130 అడుగుల లోతులో నీరు

మంగళగిరిలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, ఏప్రిల్ 13— గుంటూరు జిల్లా మంగళగిరి బావిబోరియం ప్రాంతంలో నీటి కొరత నివారణకు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం తీసుకొన్న ప్రయత్నం వలన 130 అడుగుల లోతులో నీరు పడినది.

సుమారు 3,400 రూపాయల ఖర్చుతో రిగ్గు వేయడం జరిగినది. మరి వాలుగు వేల రూపాయలతో మోటారు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

గుంటూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ టి. వి. పాండురంగం, మంగళగిరి సమితి అధ్యక్షులు శ్రీ అన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి, బి. డి. ఓ. శ్రీ పొట్లూరి సూర్యనారాయణ రిగ్గు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.

మంగళగిరి సమితి ప్రాంతంలో మంచి నీటి కొరత నివారణకు పత్నుత్నున్న కృషి ఫలిస్తున్నది.

పేమ మాత, ఎర్రబాలెం, మంగళగిరి జి. వి. బావిబోరియం ప్రాంతాలలో "రిగ్"తో 80 నుంచి 120 అడుగులవరకు బోరువేయడం జరిగినది. గంటకు 2 500 గాలనుల మంచినీరు వస్తున్నది.

రైల్వే సిబ్బంది జాతీయ సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ శర్మ

వాల్తేరులో జరిగిన వార్షిక సభలో ఎన్నిక

పాట్నా, ఏప్రిల్ 13—

భారత్ రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య నూతన అధ్యక్షుడు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎ పి శర్మ ఎన్నికైనారు వాల్తేరులో నిన్న ముగిసిన సమాఖ్య 12వ వార్షిక సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

తొమ్మిది రైల్వే జోన్‌లలో పనిచేస్తున్న మూడున్నర లక్షల రైల్వే ఉద్యోగులకు ఈ సమాఖ్య ప్రాతినిధ్యం వహిస్తున్నది.

శ్రీ కర్మ కిషోర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగాకూడా పనిచేస్తున్నారు.

వాల్తేరు సభా విశేషాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వాల్తేరు, ఏప్రిల్ 13— భారతీయ రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య 12వ వార్షిక సమావేశం సందర్భంగా ఏర్పాటైన వర్కింగ్ కమిటీ, ప్రతినిధుల సభలో మూడవ వేతన సంఘం నియామకానికి భారత ప్రభుత్వ వ్యతిరేక వైఖరిని పలువురు విశదంగా విమర్శించారు.

కొందరు ప్రతినిధులు పత్నుత్నుపే సమ్మె నోటీసు ఇవ్వాలనికూడా కోరారు. అయితే కార్యనిర్వాహకవర్గం ఉద్రేక పరిస్థితిని కొంత అదుపులోకి తెచ్చి ధరల పెరుగుదల దృష్ట్యా వేతన సంఘాన్ని నియమించవలసిన అవసరాన్ని గురించి పక్కాగా చర్చించారు.

ఇందులో పార్లమెంటు సభ్యులు, సమాఖ్య అధ్యక్షులు అయిన శ్రీ ఎస్. ఎస్. బావదా బోర్కరం చేసుకుంటూ, జాతీయ కార్మిక సంఘం నిర్వేధిక సమర్పణ జరిగే వరకు, లేదా ప్రభుత్వం తన్నుత్నుగా కొనే వరకు వేచి చూడదగునని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సమావేశానికి శ్రీ వాసవదా అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి అయిన శ్రీ పి. వి. జి. రాజు పలికులకు స్వాగతం పలుకుతూ, ప్రతిరోజు దాదాపు 1 600 వ్యాగన్లను నిర్వహిస్తున్న 64 రైళ్ళ రాకపోకలు జరిగే కీలక పైన వాల్తేరు జంక్షన్‌లో ఈ పథకు జరపడం ఎంతైనా ముదావహమనిసమాఖ్యఅధ్యక్షుడు జాతి అభివృద్ధి నిమిత్తం నిర్మాణాత్మకమైన కార్మికోద్యమం సాగగలదని ఆశాభావం వెలిబుచ్చారు.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి, పార్లమెంటుసభ్యులు అయిన శ్రీ ఎ. పి. శర్మ నివేదికను సమర్పిస్తూ రైల్వే కార్మికుల సమస్యల పట్ల అరకొరుకు నిర్లక్ష్యత వహించడం ఎంతైనా విచారకరమని, కార్మికుల "చివరి సహాయ నిరాకరమైన" సమ్మె హక్కును అత్యవసర నిర్వీర్యపరిచే నిర్బంధాన్ని ఉపయోగించి రద్దుచేయడం ఎంతమాత్రం తగదని అభ్యర్థించారు.

కార్మిక సంఘాల గుర్తింపు గురించి ప్రస్తావిస్తూ, రైల్వేలలో ఒకటి కంటె ఎక్కువ సంఘాలు వుండడంవల్ల క్రమశిక్షణారాహిత్యం పెచ్చరిలుతున్నదన్న ఆరోపణను ఆయన ఖండించారు. రహస్య ఓటింగుద్వారా కార్మిక సంఘాన్ని గుర్తించాలన్న సూచనను ఆయన గర్హిస్తూ ఇట్టి తీర్మాణం తమిళనాడు రాష్ట్రంలో వి ధ్యాగారం, అవాన్యపికి గురికాని తంజావూరు జిల్లాలో 2 78 లక్షల టన్నుల బియ్యాన్ని పేకరించినట్లు. ఇది అక్కడివికి మించి మూడువేల టన్నులు ఎక్కువగా సేకరణ జరిగినట్టు తంజావూరు వార్త.

దక్షిణ మధ్య రైల్వే అవసరాలను తీర్చలేని పరిశ్రమలు

చిన్న, చిన్న వస్తువులను కూడా ఉత్పత్తి చేయలేకపోతున్నట్టు స్టోర్స్ కంట్రోలర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13 — ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమిక పేత్తలు దక్షిణ మధ్య రైల్వే అవసరాలను ఎదుర్కొనడానికి వీలుగా శక్తివి చిన్న చిన్న వస్తువుల ఉత్పత